

# నంది

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

పత్రిక

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 118 | మంగళవారం 28 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3

## ఇంధన కొరత కృత్రిమం.. దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్








# కోర్టుపై తనకు నమ్మకం పోయింది



**అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను**

**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు**

**ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్** 2లో

# ఆంధ్రా యూనివర్సిటీకి చంద్రబాబు బొనాంజా



2లో

- ఆంధ్రా యూనివర్సిటీకి రూ.500 కోట్ల నిధులను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రపంచ టాప్ 100, దేశంలో టాప్ 5 యూనివర్సిటీలలో ఏయూ ఒకటిగా నిలవాలని ఆకాంక్ష
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు రేపు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడి
- పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మిస్తామని ప్రకటన
- విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని పిలుపు

## విశాఖకు చేరుకున్న లోకేశ్

**ఘనంగా స్వాగతం పలికిన టిడిపి నేతలు**



విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఘనంగా స్వాగతం లభించింది. నగరానికి విచ్చేసిన మంత్రికి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)' అంటూ ప్లకార్డులు పట్టుకుని ఘనంగా స్వాగతించారు. ఎయిర్ పోర్టు వద్ద మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

## కేరళ సీఎం పినరయి విజయన్ ఎక్కడ? రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ!



2లో

# ఏపీలో ఇంధన కొరతపై చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్

2లో

- రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం
- ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన సోమవారం నాడు కూడా ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు పలు

# బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని



**29న రెండో విడత ఎన్నికలు**

**బిజెపి అధికారంలోకి వస్తున్న మోడీ**

**మళ్లీ సిఎం ప్రమాణానానికి వస్తానంటూ వెల్లడి**

బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. 29న రెండోవిడత ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో 27న సాయంత్రం ప్రచారం ముగిసింది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ప్రచారం ముగిసంది. భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. 2లో

# ఇంధన కొరత ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి

2లో

- సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదన్న షర్మిల
- రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడ్డాయని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యమని ఆరోపణ

రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కేవలం సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదని, 24 గంటల డెడ్ లైన్‌తో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడటం అత్యంత దారుణమని, దీనిని అత్యవసర పరిస్థితిగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. "దేశంలో ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి.





## శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం..

**అదుపులోకి తెచ్చిన అధికారులు**

- జీవకోన సమీపంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం దగ్ధం
- అదుపులోకి తెచ్చిన అటవీ, టీటీడీ, అగ్నిమాపక శాఖల సిబ్బంది
- అధిక ఉష్ణోగ్రతల వల్లా?, ఆకతాయిల పనా? అనే కోణంలో అధికారుల విచారణ
- ఎర్రచందనం గిడ్డంగులకు ముప్పు లేకుండా చర్యలు

2లో

# ఏయూ వందేళ్ల వేడుకలు...

- ఏయూ పరిశోధనల కోసం రూ.250 కోట్లు కేటాయించాలని సీఎంను కోరిన లోకేశ్
- మంగళగిరి ఓటమి తర్వాత కసితో పనిచేసి గెలిచానని వ్యాఖ్య
- ఆంధ్రా యూనివర్సిటీ దేశానికే తలమానికం అని ప్రశంస

2లో



# ఆంధ్రా యూనివర్సిటీకి చంద్రబాబు బొనాంజా...

ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలోని టాప్ 100, దేశంలోని టాప్ 5 విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నిలపాలన్నదే తన లక్ష్యమని, ఇందుకు తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.500 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ 100 సంవత్సరాల ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికి తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు.

**విశాఖ అభివృద్ధి అన్‌స్టాపబుల్** విశాఖ నగరం రేపటి నుంచి గ్లోబల్ సిటీగా మారబోతోందని, దీని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్ అని చంద్రబాబు అన్నారు. నగరానికి రానున్న అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్‌కు మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. యూనివర్సిటీలో ఇప్పటికే రూ.64 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించినట్టు తెలిపారు. విద్యాలయాలు కేవలం డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సచిన్ టెండూల్కర్ చెప్పినట్టుగా, విశాఖ సముద్ర తీరంలోని ప్రశాంత వాతావరణం ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు.

**యువతకు స్ఫూర్తిదాయక సందేశం** "చాలామంది నా వయసు 76 అంటారు, కానీ నేనెప్పుడూ అలా అనుకోను. నా ఆలోచనలు 26 ఏళ్ల వ్యక్తిలా ఉంటాయి" అంటూ యువతను ఉత్తేజపరిచారు. గతంలో తాను ఐటీని తీసుకొస్తే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీల గురించి మాట్లాడుతున్నామని, భవిష్యత్ సాంకేతికతపై దృష్టి సారించాలని సూచించారు. "నాలెడ్జ్, ఇన్నోవేషన్, టెక్నాలజీపై దృష్టి పెడితే సాధారణ వ్యక్తులు కూడా అసాధారణ విజయాలు సాధించవచ్చు. మీరు ఉద్యోగాలు చేయడం కాదు, వందల మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది," అని భరోసా ఇచ్చారు.

**ఏయూ ఘన చరిత్ర.. పూర్వ విద్యార్థులకు పిలుపు** ఆంధ్రా యూనివర్సిటీకి వందేళ్ల ఘన చరిత్ర ఉందని, దీనికి తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి బలమైన పునాదులు వేయగా, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. ఈ వర్సిటీ రచయితలకు, కళాకారులకు 'కళాప్రపూర్ణ' బిరుదులిచ్చి గౌరవించిందని, ప్రస్తుతం 58 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.500 కోట్లకు అదనంగా, పూర్వ విద్యార్థులు, దాతలు మరో రూ.500 కోట్లు సమీకరించాలని పిలుపునిచ్చారు. ఇక్కడే చదివిన గ్రంథి మల్లికార్జునరావు వంటి దిగ్గజాలు తల్చుకుంటే ఇది అసాధ్యం కాదని ఆశాభావం వ్యక్తం చేశారు.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మాణమే లక్ష్యం** తాను, తన మిత్రుడు పవన్ కల్యాణ్ కలిసి ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారంతో ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని సంకల్పం 'వికసిత భారత్ 2047' అయితే, తమ సంకల్పం 'స్వర్ణాంధ్రప్రదేశ్ 2047' అని పునరుద్ఘాటించారు. ఆ సంకల్ప సాధన కోసం జైత్రయాత్రను ఈ ఆంధ్రా యూనివర్సిటీ నుంచే ప్రారంభిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. పిల్లలకు ఇచ్చే అసలైన ఆస్తి చదువేనని, దానిని అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని హామీ ఇచ్చారు.

# ఏయూ వందేళ్ల వేడుకలు...

ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) పరిశోధనల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆంధ్రా యూనివర్సిటీ శత వసంతాల వేడుకల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "అడగందే అమ్మయినా అన్నం పెట్టదు అంటారు. అందుకే ఈ సభా వేదిక నుంచి సీఎం గారిని కోరుతున్నా. ఏయూలో పరిశోధన రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు రూ.250 కోట్లు కేటాయించాలి" అని కోరారు. ప్రధాని మోదీ చెప్పినట్లుగా రీసెర్చ్ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

**ఓటమి నుంచి గెలుపు వరకు..** ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను లోకేశ్ విద్యార్థులతో పంచుకున్నారు. "నేను 'నో రిస్క్ నో స్టోరీ' అనే సిద్ధాంతాన్ని నమ్ముతాను. 2019లో తొలిసారి మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయినప్పుడు ఎంతో వేదనకు గురయ్యాను. కానీ ఆ ఓటమి తర్వాత మరింత కసితో పనిచేశాను. దాని ఫలితంగానే 2024 ఎన్నికల్లో 91 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాను. ఈ వేదికపై ఉన్న మహోన్నత వ్యక్తుల జీవితాల్లో కూడా ఎన్నో త్యాగాలు, కృషి ఉన్నాయి. అందుకే వారు ఈ స్థాయిలో ఉన్నారు" అని వివరించారు.

**ఏయూ దేశానికే తలమానికం..** ఆంధ్రా యూనివర్సిటీ చరిత్రను, ప్రాముఖ్యతను లోకేశ్ కొనియాడారు. "ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడిన తర్వాత మనం మాట్లాడడం చాలా కష్టం. దేశంలోని ప్రాచీన విశ్వవిద్యాలయాల్లో ఏయూ ఒకటి. దీని స్థాపన వెనుక ఎంతోమంది మహానుభావుల త్యాగం, కృషి ఉన్నాయి. ఫిజిక్స్ నుంచి పాలిటిక్స్ వరకు ప్రతి రంగంలోనూ ఏయూ తనదైన ముద్ర వేసింది. ఇక్కడి పూర్వ విద్యార్థులు ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వెంకయ్యనాయుడు వంటి అనేకమంది రాజకీయ ప్రముఖులు ఇక్కడే చదివారు. మన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కూడా ఈ వర్సిటీ విద్యార్థే. ఈ వర్సిటీలో చదవనందుకు నేను ఎంతో బాధపడుతున్నాను" అని అన్నారు.

**అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు** రాష్ట్ర విభజన తర్వాత తొలి క్యాబినెట్ సమావేశం ఏయూలోనే జరిగిందని లోకేశ్ గుర్తు చేశారు. వర్సిటీలకు విజన్ ఉన్న వీసీలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. వర్సిటీలు కాలానుగుణంగా తమ కరిక్యులమ్‌ను మార్చుకోవాలని, భవిష్యత్తులో ఏయూ విద్యార్థులు రాజకీయాల్లోకి కూడా రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడుల గురించి మాట్లాడుతూ.. "రేపు గూగుల్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం" అని వెల్లడించారు. వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం అనేది ఒక వర్సిటీ చరిత్రలో అరుదైన ఘట్టమని, ఏయూ రాష్ట్రానికే కాక దేశానికే తలమానికం అని ప్రశంసించారు.

**ఏడాదిలోగా పెండింగ్ పోస్టులు భర్తీ చేస్తాం** అతి చిన్న వయసులో విద్యాశాఖ మంత్రిగా నన్ను సీఎం చంద్రబాబు గారు నియమించారు. నేను విద్యాశాఖ తీసుకుంటానంటే కష్టమని, వద్దని చాలామంది వారించారు. దేశ చరిత్ర తిరిగి రాయాలంటే మా పిల్లలే రాయాలని నేను ఛాలెంజ్ ను స్వీకరించడం జరిగింది.

ఇంకా మార్పులు తీసుకురావాలి. నిధులు కేటాయించాలి. మౌలిక వసతులే కాదు.. శాశ్వత సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది. పెండింగ్ పోస్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం గారు చెప్పారు. వచ్చే ఏడాదిలోగా పెండింగ్ పోస్టులు భర్తీ చేస్తాం... అని నారా లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం..

పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉద్ధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి. ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా?, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

## ఇంధన కొరత కృత్రిమం..
## దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్

**ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత కృత్రిమమేనన్న జగన్**

**కూటమి నేతలు, డీలర్లు కుమ్మక్కై దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపణ**

**ధరల పెంపును ఆశించి డీలర్లు బ్లాక్ చేస్తున్నారని విమర్శ**

**ఈ సంక్షోభంతో రైతులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యాఖ్య**

**ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరిక**

రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని అనుకూలంగా మార్చుకుని దోచుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్ విషయంలోనూ అదే జరుగుతోందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయనే అంచనాలతో డీలర్లు ఉద్దేశపూర్వకంగా నిల్వలను బ్లాక్ చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ దోపిడీ పర్వంలో వారితో కూటమి నాయకులు జతకట్టి, లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ఎలాంటి కొరత లేనప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, ఇది పూర్తిగా మానవ సృష్ట సంక్షోభమని జగన్ స్పష్టం చేశారు.ఈ కృత్రిమ కొరత కారణంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రబీ పంటల కోతల సమయం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని అన్నారు. పంట నూర్పిడి యంత్రాలకు రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం కాగా, సరఫరా నిలిచిపోవడంతో యంత్రాలు పొలాల్లోనే ఆగిపోతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు కోలుకోలేని నష్టాలను చవిచూస్తున్నారని వివరించారు. అలాగే, ఆక్వా రంగంలో ఏరియేటర్లు నడిపేందుకు డీజిల్ అందక రొయ్యలు, చేపల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ తీవ్రమైన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఒక సమగ్ర సమీక్ష కూడా నిర్వహించకుండా, కేవలం మీడియాకు లీకులిస్తూ కాలయాపన చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. సరఫరా తగ్గుతుందనే భయంతో ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, యూరియా నుంచి వంట గ్యాస్ వరకు ఇలాగే కృత్రిమ కొరత సృష్టించి చంద్రబాబు లబ్ధి పొందారని, ఇప్పుడు ఆ జాబితాలో పెట్రోల్, డీజిల్‌ను చేర్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, తగిన గుణపాఠం చెబుతారని జగన్ హెచ్చరించారు.

## ఏయూ శతాబ్ది ఉత్సవాలు: ఆంధ్రా విశ్వవిద్యాలయం ఎలా ఏర్పడిందో చెప్పిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. వందేళ్ల ప్రస్థానంలో వర్సిటీని ఉన్నత స్థాయికి చేర్చిన మహనీయుల కృషిని, దార్శనికుల సేవలను ఆయన సవివరంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకల్లో వర్సిటీ వీసీ, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 1913లోనే తెలుగు ప్రాంతానికి ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలనే డిమాండ్ వచ్చిందని, దాని ఫలితంగా 1926 ఏప్రిల్‌లో ఆంధ్ర యూనివర్సిటీ చట్టం అమల్లోకి వచ్చిందని గవర్నర్ తెలిపారు. తొలుత విజయవాడలో ప్రారంభమైన ఈ విద్యాకేంద్రాన్ని, వ్యవస్థాపక ఉపకులపతి (వీసీ) సర్ సీఆర్ రెడ్డి విశేష కృషితో విశాఖపట్నానికి మార్చారని గుర్తుచేశారు. గొప్ప విద్యావేత్త, సాహిత్య విమర్శకుడైన సీఆర్ రెడ్డి వర్సిటీకి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ఆయన తర్వాత వీసీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ, "అనుభవాసాన మేవ విద్యా ఫలం" (అనుభవమే విద్యకు ఫలం) అనే ఆయన మాటలను ఉటంకించారు. వర్సిటీ అభివృద్ధికి రాధాకృష్ణన్ అదనపు భూమిని సేకరించారని, బొబ్బిలి, పానగల్, పీఠాపురం రాజులు, విజయనగరం, ట్రావెన్‌కోర్ మహారాజుల ఉదారమైన విరాళాలతో భవనాలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టారని గవర్నర్ వివరించారు. నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ 1933, 1934 సంవత్సరాల్లో వర్సిటీని సందర్శించారని గుర్తుచేశారు. డాక్టర్ వీఎస్ కృష్ణ వంటి ఎందరో వీసీలు వర్సిటీని ఉన్నత పథంలో నడిపించారని కొనియాడారు.నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, ప్రపంచ ప్రఖ్యాత గణాంక నిపుణుడు పద్మవిభూషణ్ ప్రొఫెసర్ సీఆర్ రావు ఈ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు కావడం గర్వకారణమని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ వర్సిటీని "అద్భుతమైన విశ్వవిద్యాలయం"గా అభివర్ణించడాన్ని ప్రస్తావించారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో వర్సిటీని తీర్చిదిద్దిన గొప్ప విద్యావేత్తలు, ప్రముఖులకు తన నివాళులు అర్పిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

### ఏయూ మహా శతాబ్ది ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు ఛమక్కులు, చమత్కారాలు

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తనదైన శైలిలో ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. పూర్వ విద్యార్థిగా తాను చదువుకున్న విశ్వవిద్యాలయం వేదికపై నిలబడి ప్రసంగిస్తున్నందుకు తన మనసు భావోద్వేగంతో నిండిపోయిందని చెబుతూ, యువతకు దిశానిర్దేశం చేశారు. మారుతున్న కాలంలో యువత అనుసరించాల్సిన జీవన విధానం, దేశభక్తి, మాతృభాషాభిమానం వంటి అంశాలపై ఆయన చేసిన ప్రసంగం ఆలోచింపజేసింది.ప్రసంగంలో వెంకయ్యనాయుడు ప్రధానంగా యువత తమ మూలాలను మర్చిపోకూడదని బలంగా చెప్పారు. "కన్న తల్లిని, జన్మభూమిని, మాతృభాషను, చదువుకున్న విద్యాలయాన్ని, పాఠం చెప్పిన గురువును మర్చిపోయినవాడు మానవుడే కాదు" అని ఆయన ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ తాము ఎక్కడి నుంచి వచ్చామో గుర్తుంచుకొని, ఏ స్థాయికి ఎదిగినా తాము పుట్టిన ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను ఒక సాధారణ పల్లెటూరి నుంచి వీధి బడిలో చదువుకొని, క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావం కారణంగానే దేశ రెండవ అత్యున్నత పదవిని అధిరోహించగలిగానని తన జీవితాన్ని ఉదాహరణగా చూపారు. "ఇష్టపడిన పనిని కష్టపడి చేస్తే నష్టపోయేది లేదు" అనే మంత్రాన్ని యువతకు అందించారు.**కేఆర్ నాయుడు అంటే సరిపోదు**ఆధునిక పోకడలపై వెంకయ్యనాయుడు తనదైన శైలిలో చురకలు అంటించారు. పాశ్చాత్య ఆహారపు అలవాట్లపై మాట్లాడుతూ, "ఈ పిజ్జాలు, బర్గర్లు మన ఒంటికి పడవు. మన పూర్వీకులు అందించిన వంటకాలు, జీవన శైలినే మనం కొనసాగించాలి" అని హితవు పలికారు

## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరఫు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్ట్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు. కేవలం ఊహల ఆధారంగా రీక్యూసల్ కోరలేరు' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, స్వయంగా న్యాయమూర్తికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. న్యాయవ్యవస్థపై కేజ్రీవాల్‌కు గౌరవం లేదని బీజేపీ విమర్శిస్తుంటే, తమ నాయకుడికి అన్యాయం జరుగుతోందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు.

## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. వారు అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి ధూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ పాలనలో మహిళలపై మునుపెన్నడూ లేని స్థాయిలో దాడులు జరుగుతున్నాయని, నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

## విశాఖకు చేరుకున్న లోకేశ్

ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు, గూగుల్ ప్రతినిధుల తేనీటి విందులో పాల్గొనేందుకు నగరానికి లోకేశ్ వచ్చారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. కార్యక్రమానికి హాజరుకానున్న పలువురు ప్రముఖులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్వాగతం పలకనున్నారు. మరోవైపు ఈ రోజు రాత్రి నోవాటెల్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం తేనీటి విందులో మంత్రి లోకేశ్ పాల్గొంటారు.

## ఏపీలో ఇంధన కొరతపై చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్

కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు స్వయంగా వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో పరిస్థితులను ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం గమనిస్తూ, ప్రతీ 3 గంటలకు ఒకసారి తనకు నివేదిక అందించాలని మంత్రులను, అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ట్యాంకర్లు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా వారిపై కఠిన చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేరళ సీఎం పినరయి విజయన్ ఎక్కడ?

**ఎన్నికల తర్వాత ప్రజా జీవితానికి దూరమైన కేరళ సీఎం పినరయి విజయన్**

**చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించుకున్నట్లు ప్రభుత్వ ప్రకటన**

**ప్రభుత్వ వైద్యాన్ని పొగిడి, ప్రైవేటును ఆశ్రయించడంపై విపక్షాల నుంచి విమర్శలు**

**ఆన్‌లైన్‌లో కేబినెట్ సమావేశం నిర్వహించారని, పాలన సజావుగా సాగుతోందని ప్రభుత్వ వర్గాలు**

**వచ్చే సోమవారం వెలువడనున్న ఫలితాలతో విజయన్ భవితవ్యంపై స్పష్టత**

ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత రాష్ట్రంలో ఓ అనూహ్యమైన రాజకీయ నిశ్శబ్దం నెలకొంది. దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రజా జీవితానికి పూర్తిగా దూరంగా ఉండటమే. చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన కంటికి శుక్లం ఆపరేషన్ చేయించుకున్నారని, ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఆ తర్వాత ఆయన ఒక్కసారి కూడా బయట కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది.ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రభుత్వ వైద్య వ్యవస్థ దేశానికే ఆదర్శమని పదేపదే చెప్పిన విజయన్, స్వయంగా పొరుగు రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించడంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదంటూ దుమ్మెత్తిపోస్తున్నాయి. అయితే, విజయన్ ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. గతవారం ఆయన ఆన్‌లైన్‌లో కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించారని, పాలనా వ్యవహారాలు సజావుగానే సాగుతున్నాయని స్పష్టం చేస్తున్నాయి. వచ్చే నెలలో 81వ పడిలోకి అడుగుపెడుతున్న విజయన్, ఈసారి కూడా ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించి, వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టిస్తారని ఆయన పార్టీ వర్గాలు ధీమాగా ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష కాంగ్రెస్‌లో ఇంకా ముఖ్యమంత్రి అభ్యర్థిపై స్పష్టత కొరవడింది. దేశంలో సీపీఎంకు ఉన్న చివరి కంచుకోట కేరళ కావడంతో ఈ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారాయి. ప్రస్తుతం విజయన్ గైర్హాజరు వెనుక కేవలం ఆరోగ్య కారణాలు ఉన్నాయా లేక వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారా అనేది ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా, వచ్చే సోమవారం వెలువడనున్న ఎన్నికల ఫలితాలతో ఈ సస్పెన్స్‌కు తెరపడనుంది. విజయన్, సీపీఎం రాజకీయ భవిష్యత్తు ఏ దిశగా సాగుతుందో కూడా ఆ రోజే స్పష్టత రానుంది.

## ఇంధన కొరత ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి: షర్మిల

ప్రజలను ఎర్రటి ఎండలో కిలోమీటర్ల మేర నిలబెట్టడం కూటమి పాలనా వైఫల్యానికి నిదర్శనం" అని షర్మిల మండిపడ్డారు. మోదీకి మద్దతు ఇచ్చి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టినా రాష్ట్రానికి ఇంధన కష్టాలు రావడం బాధాకరమన్నారు. ఇంధన కొరత వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే నిద్రమత్తు వీడాలని హెచ్చరించారు.

# ఆధ్యాత్మిక శోభతో పులకించిన పసురపాడు





### ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.
### పసులపాడులో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన..
### వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.
### గోస్పాడు మండలం పసులపాడులో భక్తి ప్రపత్తుల నడుమ విగ్రహ ప్రతిష్ట:
### భారీగా తరలివచ్చిన భక్తులు

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 27 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని పసులపాడు గ్రామం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసులపాడు గ్రామానికి చేరుకున్న శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. అనంతరం స్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లోక కల్యాణం కోసం నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు హోమాల్లో పాలుపంచుకున్నారు. వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి శ్రీశైల నియోజకవర్గ పరిశీలకుడు పి.పి. మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొబ్బేటి దామోదర్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, భక్తవత్సల రెడ్డి, పుల్లయ్య యాదవ్, శేషి రెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హనుమ నామస్మరణతో పసులపాడు పురవీధులు మారుమోగాయి.



# విద్యుత్ తీగలపై పడిన టెంకాయ చెట్టు

## సరఫరాలో అంతరాయం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 27:** బండి ఆత్మకూరులో కొత్త కొట్టాల లోని మదీనా మసీదులోని టెంకాయ చెట్టు ఆదివారం రాత్రి కరెంటు తీగలపై కృంగిపోయింది. రాత్రి 11:40 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ కారణంగా అర్ధాంతరంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. నాలుగు రోజుల క్రితం ఓవర్ లోడ్ పేరుతో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా రాత్రిపూట నిలిచిపోవడంతో, ఆదివారం రాత్రి కూడా ఇదేవిధంగా సరఫరాను నిలిపివేశారని వినియోగదారులు బెంబేలెత్తి పోయారు. అయితే ఆదివారం రాత్రి ఈ సంఘటన తెలిసిన వెంటనే బండి ఆత్మకూరు పార్నపల్లె గ్రామాలకు చెందిన విద్యుత్తు లైన్మెన్లు వెంకటయ్య శ్రీనివాసులు, సచివాలయ హెల్పర్ వెంకట శేషయ్య, సాయి తదితరులు రాత్రికి రాత్రి సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యుత్ వైర్లపై పడిన టెంకాయ చెట్టును తొలగించేందుకు ప్రయత్నాలు చేశారు. కోత మిషన్ లను తెప్పించి టెంకాయ చెట్టును తొలగించి వేశారు. టెంకాయ చెట్టును తొలగించేందుకు విద్యుత్ సిబ్బందికి మూడు గంటల సమయం పట్టింది. తర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సరఫరాను పునరుద్ధరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అయితే ఈ విషయంపై సంబంధిత విద్యుత్ ట్రాన్స్కో అధికారి స్పందించకపోవడం విచారకరం.

# ఏ కోడూరులో ఎక్స్ రే హ్యాండ్ సెట్ ప్రోగ్రాం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 27:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో సోమవారం మొబైల్ హ్యాండ్సెట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. 14 సంవత్సరం వయసు పైబడిన స్త్రీ,పురుషులకు రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, తగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు కలిగిన వారందరికీ గ్రామంలో ఎక్స్ రే తీయించారు. ఈ అవకాశాన్ని స్త్రీపురుషులతోపాటు గ్రామ ప్రజలందరూ చక్కగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సబిత, ఎస్ టి ఎస్ రాజు, ఎమ్మెల్యే హెచ్ పి హైమావతి, ఏఎన్ఎం విజయమ్మ తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

### 25 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు
### మే 1వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు.
### జూన్ ,2 వ తేదీన శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు




**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 27 ( నంది పత్రిక )** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 25 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్,అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్ ల పర్యవేక్షణలో కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు:8142962974, 7989627760, 6300715927

# వివో ఏ లకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి

## కనీస వేతనాలు చెల్లించాలి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి,




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 27 . (నంది పత్రిక ):**వివో ఏలకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని శ్రీనిధి ఇన్సెంటివ్స్ బకాయిలు చెల్లించి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, అభయాసం మహిళా మార్ట్ లో పెట్టిన పెట్టుబడులు పొదుపు మహిళలకు చెల్లించాలని, కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివో ఏ యూనియన్ జిల్లా కోశాధికారి భాస్కర్ అధ్యక్షత వహించగా ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ లు పాల్గొని మాట్లాడుతూ వివోఏలకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, అలాగే సెల్ ఫోన్లు ఇచ్చారు కానీ సిమ్ములు ఇవ్వలేదు అలాగే రీచార్జి కూడా చేయలేదు మరి ఏ రకంగా వర్క్ చేస్తారు అని ప్రశ్నించారు. అలాగే కనీస వేతనాలు చెల్లించాలని, శ్రీనిధి ఇన్సెంటివ్స్ బకాయిలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలనీ, ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన వివోఏలకు నిలుపుదల చేసిన వేతనాలు చెల్లించాలని మహిళా మార్పులు స్వావలంబన అభయాసం అమౌంట్ను పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని, 10 లక్షల వరకు వడ్డీ రాయితీలు, చెల్లించాలని 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలని, పొదుపు మహిళలకు 10 లక్షల బీమా విధి విధానాలు బహిర్గతం చేయాలని, కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు శంకరయ్య, మునిస్వామి , శంకర్ పల్లం రాజు కృష్ణారెడ్డి, ఇంతియాజ్, ఎం భాస్కర్ తో పాటు 100 మంది వివోఏలు పాల్గొన్నారు.

# పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి సంపూర్ణ ఆరోగ్యానికి కీలకం





### వైద్యాధికారి సౌమ్య

**బద్వేల్, ఏప్రిల్ 27 (నంది పత్రిక):**పట్టణంలోని కోట వీధి యూపిహెచ్సి పరిధిలో ఎం.ఆర్ (మీజిల్స్-రుబెల్లా) వ్యాక్సిన్ కార్యక్రమం సోమవారం ప్రత్యేక క్యాంపుగా నిర్వహించారు. అభరావతి వీధిలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సౌమ్య పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీజిల్స్ మరియు రుబెల్లా వంటి ప్రమాదకర వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి ఎం.ఆర్ వ్యాక్సిన్ ఎంతో అవసరమన్నారు. 10 నుంచి 12 నెలల లోపు పిల్లలకు మొదటి డోస్, 16 నుంచి 24 నెలల మధ్య రెండవ డోస్ తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల అతిసారం, నిమోనియా వంటి వ్యాధులు రాకుండా ఉండడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ నెల నుండి అక్టోబర్ వరకు మూడు విడతలుగా వ్యాక్సిన్ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని ఇంటికే పరిమితమవ్వాలని, సాయంత్రం 5 గంటల తర్వాతే బయటకు రావాలని సూచించారు. వైద్య సిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, అవసరమైతే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల వద్ద నుండి పొందవచ్చన్నారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీరామయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల పెరుగుదలను నివారించవచ్చని తెలిపారు. ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చు చేయకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్ జయలక్ష్మి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏయూ వందేళ్ల వేడుకలు.. ఈ రోజు తనకెంతో ప్రత్యేకమన్న సచిన్

భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తన జీవితంలోని కొన్ని మధుర జ్ఞాపకాలను, విజయ రహస్యాలను పంచుకున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) వందేళ్ల ఉత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తన తండ్రి గురించి చెప్తూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ రోజు తనకెంతో ప్రత్యేకమైందని చెబుతూ ప్రసంగం ప్రారంభించారు.

తాను చాలా సాధారణ నేపథ్యం నుంచి వచ్చానని, మొదట్లో రెండు గదుల ఇంట్లోనే సర్దుకున్నామని సచిన్ గుర్తుచేసుకున్నారు. తన తండ్రికి చదువంటే ఎంతో ఇష్టమని, ఆయన ఏకాగ్రత అమోఘమని తెలిపారు. "నేను క్రీడాకారుడిగా నిలదొక్కుకున్నాక కారు కొన్నాను. అందులో పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ వినేవాడిని. ఆ సమయంలో మా నాన్న పుస్తకం చదువుకుంటున్నా, ఆయనెప్పుడూ సౌండ్ తగ్గించమని చెప్పేవారు కాదు. తన పనిపై ఆయనకున్న ఫోకస్ అలాంటిది" అని సచిన్ వివరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒత్తిడి ఉంటుందని, అది బాహ్య, అంతర్గత ఒత్తిడి అని రెండు రకాలుగా ఉంటుందని పేర్కొన్నారు. నెట్స్‌లో నిరంతరం సాధన చేయడం వల్లే తాను ఉన్నత స్థాయికి ఎదిగానని స్పష్టం చేశారు. లక్ష్యం వైపు వెళ్లేటప్పుడు ఎన్నో అనుమానాలు వస్తాయని, బౌలర్ ఎలాంటి బంతి వేస్తాడో ఊహించలేమని, అలాంటి ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగడమే కీలకమని యువతకు సూచించారు.





# కాన్సర్ బాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 27 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తీవ్ర క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న తంబాళ్లి వీరకుమార్ కుటుంబ సభ్యులు తమ సమస్యను వివరించగా, వెంటనే స్పందించిన నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి రెడ్డి భరోసా ఇచ్చారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో దోటతటే థెరపీ చికిత్స కోసం అవసరమైన ₹2,40,000 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) విలువైన అనుమతి పత్రాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. నంద్యాల లలోవారి సమస్యను విన్న వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆర్డర్స్ ఇష్యూ చేపించారు. సహాయం అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీరకుమార్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# గీతామందిరంలో నాలుగు రోజులు తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు

### - డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఎమ్మిగనూరు. ఏప్రిల్ 27 . (నంది పత్రిక ):**ఎమ్మిగనూరు లోని గీతా మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 మంగళవారం నుండి మే1వ తేదీ శుక్రవారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి గుంటూరు జిల్లా, నంబూరు కాళీవనాశ్రమం సుప్రసిద్ధ పురాణ ప్రబోధకులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజదాసుచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, మే నెల 2వ తేదీ శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సాయంత్రం 6-00 గంటల నుండి భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక గీతా మందిరం కార్యదర్శి యం. ఉరుకుందప్ప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.మంజునాథ్, బి సతీశ్, జె ఉదయ్, కె. రంగముని, టి. బసవరాజు, టి. లింగప్ప, బి.కార్తీక్, కె.శివ కుమార్, బి. గిడ్డయ్య,యం.ఉరుకుందప్ప, సి వీరభద్రప్ప పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలి.



**సిరివెళ్ల.. (నంది పత్రిక)** గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని వివిధ క్షేత్రాల హిందూ బంధువులందరూ కలిసి స్థానిక సిరివెళ్ల ఎమ్మార్వో ఆఫీస్ లో గల ఆర్ఐ రాఘవేంద్రకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు గో సేవ, గో సంరక్షణ, గో సమానం, మన సంకల్పం గోసంహాసనం కార్యక్రమంలో భాగంగా సిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయంలోని ఆర్ ఐ రాఘవేంద్రకు వినతి పత్రం అందజేశారు. గోమాత రక్షణ కొరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి జ్ఞాపకం సిరివెళ్ల తాసిల్దార్ ఆఫీస్ లో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దానధర్మా ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి నాగిరెడ్డి, జిల్లా సంయోజక్ రాజశేఖర్ రెడ్డి మండల కార్యదర్శి దామోదర్, వివిధ హిందూ సంఘాలు పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్య పనులను సమన్వయంతో చేపట్టండి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ రోడ్, రాజ్ విహార్, సి. క్యాంపు, లక్ష్మీనగర్, ఏ. క్యాంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5వ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది హాజరు పరిశీలించారు.కార్మికులు తప్పనిసరిగా ఉదయం 05:30 గంటలకల్లా విధుల్లో హాజరవాలని, యూనిఫాం ధరించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు పరస్పర సమన్వయంతో పని చేయాలని, అవసరమైన సందర్భాల్లో ఇతర డివిజన్ల సిబ్బంది, విభాగాలతో సైతం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పైనుంచి ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయించడం ఇన్‌స్పెక్టర్ల బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.రాజు, మునిస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ..



### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 121 ఫిర్యాదులు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో......** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 121 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కోడుమూరు కు చెందిన వీరేష్ విద్యుత్ శాఖలో వాచ్ మెన్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ .1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని, బంగారం తాకట్టు పెట్టి డబ్బులు అప్పు తీసుకొచ్చి ఇచ్చానని ఇంతవరకు ఉద్యోగం ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని మిడుతూరు మండలం, రోళ్ళ పాడు గ్రామానికి చెందిన శివుడు ఫిర్యాదు చేశారు.

2) మంచి జీతం వచ్చే గవర్నమెంట్ లేదా ప్రైవేట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 40 లక్షలు తీసుకొని నన్ను మోసం చేసిన ఉపేంద్ర ఏ శివ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కల్లూరు మండలం, హేమలత నగర్ చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.

3) ఎల్ఐసి ఏజెంట్ అని చెప్పి, నన్ను నమ్మించి, గుర్తు తెలియని వ్యక్తి నా అకౌంట్ నుండి రెండు దఫాలుగా రూ. 95 ,990 డెబిట్ చేసి మోసం చేశాడని ఆస్పరి మండలం, కారుమంచి గ్రామానికి చెందిన గురుకరణ ఫిర్యాదు చేశారు.



4) నా పంట అమ్మగా వచ్చిన రూ. 3 లక్షలు యూనియన్ బ్యాంక్ లోని మా అల్లుడి అకౌంట్ లో ఉంచాము . అయితే ఆ బ్యాంకు అకౌంటు హ్యాక్ అయిందని సైబర్ క్రైమ్ వారిని కలవడం జరిగింది.పంజాబ్ , హర్యానా వారు హ్యాక్ చేశారని న్యాయం చేయాలని, రికవరీ చేయాలని కర్నూలు ఈ. తాండ్రపాడు గ్రామానికి చెందిన మహేంద్ర ఫిర్యాదు చేశారు.

5) నా భర్త బాలకృష్ణ నన్ను ఇంటి నుండి బయటకు గెంటివేశాడని, నాకు తెలియకుండా రెండో పెళ్లి చేసుకున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, ధర్మపేటకు చెందిన రేణుక ఫిర్యాదు చేశారు.

6) నేను పసుపుల పశుసంవర్ధక శాఖలో అటెండర్ గా పనిచేస్తున్నాను. పెద్దల నుండి వచ్చిన ఆస్తి 5 సెంట్ల భూమి ఉన్నది. నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు. 5 సెంట్ల భూమిని పెద్ద కుమారుడే ఆక్రమించుకోవాలని చిన్న కుమారుడికి ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేయించాలని ఒత్తిడికి గురి చేస్తున్నాడని పెద్ద కుమారుడి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, భూపాల్ నగర్ కు చెందిన రమణబాయి ఫిర్యాదు చేశారు.

7) పొలం విషయంలో బెదిరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నందవరం మండలం, నాగలదిన్నె గ్రామానికి చెందిన భీమేష్ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, మస్తాన్ వలి పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర.డబుల్ ఇంజన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఇంధన సంక్షోభం

### -పెట్రోల్ బంకుల యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 27 . (నంది పత్రిక ):**రాష్ట్ర వ్యాప్తంగా కానీ. నంద్యాల జిల్లాలో కానీ గత 5 రోజులుగా పెట్రోల్, డీజిల్ సరైన సమయంలో దొరకపోవడం వల్ల తీవ్రమైన సంక్షోభం గా మారిందనీ వాహనదారు లు గంటల తరబడి పెట్రోల్ బంకుల వద్ద క్యూలైన్లలో నిలబడి అవస్థలు పడుతున్నారనీ వెంటనే ఈ ఇంధన కొరత సమస్య పరిష్కారానికి డబుల్ ఇంజన్ సర్కార్ కృషి చేయకపోతే ప్రజాగ్రహం తప్పదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పట్టణంలోని పెట్రోల్ డీజిల్ బంక్ యజమానులు కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసేదాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల సంజీవ్ నగర్ గేటు సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట నిరసన తెలియజేయడం




జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం "డబుల్ ఇంజన్" పేరుతో పరిపాలన గొప్పగా చెబుతుంటే, నేలమీద ప్రజలు ఇంధనం కోసం క్యూల్లో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడటం వారి వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందనీ గతంలో నోట్ల రద్దు సమయంలో కూడా ప్రజలు ఇలాగే క్యూ నిలబడి ఇబ్బందులకు గురై మరి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలఇంధన అవసరాలను తీర్చేందుకు పెట్రో బంకుల వద్ద క్యూలు నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లయిస్, పోలీస్, విజిలెన్స్ శాఖలు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలన్నారు.నంద్యాల పట్టణం లో తక్షణమే పెట్రోల్, డీజిల్ సరఫరాను పునరుద్ధరించి, అవసరమైనంత నిల్వలు కల్పించాలనీ, కృత్రిమ కొరతలకు కారణమైన అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలపై వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించాలనీ, ఈ ఇంధన కొరతను పూర్తిగా నివారించకపోతే, సిపిఐ పట్టణ సమితిఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల వద్ద ఆందోళనలు చేపట్టి, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పై నాయకులు హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. హుస్సేన్ భాష. దానం.నాగార్జున. సాల మద్దిలేటి. మద్దయ్య . ఖలీల్ నబిసా. మున్నా. రంగయ్య. దస్తగిరి రమణ. పెద్ద రంగయ్య.తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై జంతువులు వదిలితే కఠిన చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే యజమానులపై చర్యలు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పశువులను వదిలి ప్రజా భద్రతకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతున్న పశువులను ప్రత్యేక బృందాలతో గుర్తించి పట్టుకుని గోశాలలకు తరలిస్తామని పేర్కొన్నారు. పశువులను రోడ్లపై వదిలే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం గోశాలలకు అప్పగించడం, యజమానులకు జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. నగర పరిధిలో పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం నేరంగా పరిగణించబడుతుందని, ప్రజల భద్రత , ట్రాఫిక్ సౌకర్యం దృష్ట్యా ఇటువంటి చర్యలను పూర్తిగా నియంత్రించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇకపై ప్రత్యేక



డ్రైవ్‌లు నిర్వహించి పశువులను స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలించడం, యజమానులపై జరిమానాలు విధించడం వంటి చర్యలను క్రమం తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు.

ప్రజలు, పశువుల యజమానులు తమ జంతువులను బహిరంగ ప్రదేశాల్లో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం కోసం సహకరించాలని కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

# మరోసారి ఇరాన్ దూకుడు..

### భారతీయులున్న ట్యాంకర్‌పై కాల్పులు

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒమన్‌లోని షినాస్ ఓడరేవు సమీపంలో భారతీయ నావికులున్న ఒక రసాయన ట్యాంకర్‌పై ఇరాన్ కోస్ట్ గార్డ్ కాల్పులు జరిపినట్లు భారత ఓడరేవులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. టోగో దేశ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ సైరన్' అనే ఈ ట్యాంకర్‌లోకి కొందరు వ్యక్తులు ప్రవేశించినట్లు తెలిపింది.ఏప్రిల్ 25న ఈ ఘటన జరిగిందని, ఆ సమయంలో ఆ నౌక సమీపంలో ఇతర నౌకలు కూడా ఉన్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మందీప్ సింగ్ రణధావా తెలిపారు. పశ్చిమాసియాలో తాజా పరిణామాలపై జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఇరాన్ కోస్ట్ గార్డ్ హెచ్చరికగా ఈ కాల్పులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో భారత నావికుల భద్రత, నౌకల కార్యకలాపాల కొనసాగింపు కోసం విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో కలిసి నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని రణధావా వివరించారు. డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ ఇప్పటివరకు 7,780 కాల్స్, 16,650 ఈమెయిళ్లను స్వీకరించిందని, 2,770 భారత నౌకలతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. "ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

# సిరివెళ్లా జెడ్పీహెచ్ఎస్‌కు పూర్వ విద్యార్థుల వితరణ

**సిరివెళ్ల (నంది పత్రిక)** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోగల సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. "ఈ బడి మన బడి, నీ బడి రుణం తీర్చుకో" అనే భావంతో పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో 1976-77 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.20,000 విలువ గల బీరువాను పాఠశాలకు విరాళంగా అందజేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలను భద్రపరచడానికి ఈ బీరువా ఉపయోగపడుతుందని భావించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. గోవిందరాజుకు అధికారికంగా అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎన్. నాగరాజు, పి. రామలింగమయ్య, ఎ. శ్రీనివాసరెడ్డి, ఎం. నర్సింహులు పాల్గొన్నారు. అలాగే ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జి. జాఫర్ హాజరై పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు.తమకు విద్యను అందించిన పాఠశాలకు తిరిగి సహాయం చేయడం అభినందనీయం అని స్థానికులు ప్రశంసించారు. ఈ బీరువా వల్ల గ్రంథాలయ పుస్తకాలు సురక్షితంగా నిల్వ ఉండడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన అధ్యయన వాతావరణం ఏర్పడనుందని తెలిపారు.



# రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయం

**ప్రజల రాజు" గా ప్రసిద్ధి చెందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు**

**రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



కర్నూలు నంది పత్రిక బ్యూరో..... రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, "ప్రజల రాజు" గా ఎదిగారని, ఆయన చేసిన సేవలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కొనియాడారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజల రాజుగా ప్రసిద్ధి చెందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన్న జిల్లా కలెక్టర్, ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని మహానుభావుడి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జమీందార్లలో ఒకరని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలోని అమరావతిని కేంద్రంగా చేసుకుని సుమారు 500 గ్రామాలపై ఆధిపత్యం కలిగి, ప్రజా పరిపాలనలో న్యాయం, ధర్మం, సంక్షేమం అనే విలువలను ఆచరణలో చూపించిన మహానుభావుడని తెలిపారు. 1761 ఏప్రిల్ 27న జగ్గన్న, అచ్చమ్మ దంపతులకు జన్మించిన వెంకటాద్రి నాయుడు, 1783లో పట్టాభిషేకం పొందారు. యుద్ధాలకు దూరంగా ఉండి, ప్రజల మద్దతుతో తన రాజ్యాన్ని విస్తరించుకున్న ఆయన, పన్నుల భారాన్ని తగ్గిస్తూ ప్రజలు తమ వృత్తులను స్వేచ్ఛగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రోత్సహించారు. ధార్మికతకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన, పొన్నూరు, మంగళగిరి, అమరావతి వంటి ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అలాగే, తెలుగు, ఇంగ్లీషు భాషలపై పట్టు కలిగి సాంస్కృతిక అభివృద్ధికి కూడా తోడ్పడ్డారు. అమరావతిని ఒక ప్రముఖ పట్టణంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి విశేషమని కలెక్టర్ తెలిపారు. వీధులు, కోటలు, భవనాలు నిర్మించడం, వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, చెరువులు, కాలువలు నిర్మించి కృష్ణా నది నీటిని సమర్థవంతంగా వినియోగించే విధానాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రజల సంక్షేమం, న్యాయం, అభివృద్ధి అనే మూడు మూలస్థంభాలపై తన పరిపాలనను నిర్మించిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు గారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, పర్యాటక శాఖ అధికారి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్య అధికారి జి. సుధాకర్, పి. వో. ఎస్.ఎస్.సి డాక్టర్ లోకరాజ్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు నంది పత్రిక బ్యూరో... .ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా గడువు లోపు పరిష్కరించాలన్నారు. ఎట్ టూ వ్యూ లో ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారని, ఫీడ్ బ్యాక్ ద్వారా సంతృప్తి వ్యక్తపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డి ఆర్ ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, సునీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టి.బి నిర్మూలన కు సమగ్ర చర్యలు పోషకాహారం, చికిత్సపై ప్రత్యేక దృష్టి.

**టి.బి రోగులకు పోషకాహార ఫుడ్ కిట్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



కర్నూలు నంది పత్రిక బ్యూరో.... టి.బి నిర్మూలన కు సమగ్ర చర్యలు చేపడుతుందని పోషకాహారం, చికిత్సపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పరిధిలో, ప్రధానమంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రీన్ కో సంస్థ ఆధ్వర్యంలో రోగులకు పోషకాహార ఫుడ్ కిట్లను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో క్షయ వ్యాధి (టి.బి) నిర్మూనలో బాగంగా గ్రీన్ కో సంస్థ వారి ఆధ్వర్యంలో 455 మంది రోగులకు పోషకాహార ఫుడ్ కిట్లను అందజేయడం జరిగిందని టి.బి రోగులకు ప్రభుత్వం ఆరు నెలలపాటు నిరంతర చికిత్స అందజేస్తోందని తెలిపారు. రోగుల రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) పెంపు కోసం సరైన మందులు, సమయానికి చికిత్సతో పాటు సమతుల్య ఆహారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. టి.బి నియంత్రణలో పోషకాహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఈ దిశగా సహకారం అందించిన గ్రీన్ కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, పేషంట్స్ అందుకున్న ఫుడ్ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని, వృథా చేయకుండా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్దేశిత కాలంలో పూర్తి చికిత్స తీసుకుంటే టి.బి పూర్తిగా నయం అవుతుందని, ప్రతి రోగి వైద్యుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో టి.బి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిస్టిక్ లెప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. కంట్రోలర్ అధికారి డాక్టర్ భాస్కర్, గ్రీన్ - కో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఏ.ఎస్ నాయుడు, జిల్లా క్లస్టర్ హెడ్ బడేషావలి, సీనియర్ జనరల్ మేనేజర్ శరత్ చంద్ర పాల్గొన్నారు.




## పన్ను వసూళ్ల కేంద్రాలు.. ప్రతిరోజు 14 గంటలు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

కర్నూలు నంది పత్రిక బ్యూరో.... ఆస్తి పన్ను చెల్లింపులపై రాయితీ పొందడానికి గడువు మరో మూడు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో, వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా పన్ను వసూళ్ల కేంద్రాల పని వేళలను పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాల్లో ఉన్న పన్ను చెల్లింపు కేంద్రాలతో పాటు వివిధ సచివాలయాల్లో ఉన్న కౌంటర్లు సైతం ప్రతిరోజు 14 గంటలపాటు తెరిచి ఉంటాయన్నారు. నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాల్లో అదనపు కౌంటర్లు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆస్తి పన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా ఏకమొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీని వినియోగించుకునే వెసులుబాటు ఏప్రిల్ 30 వరకు మాత్రమే ఉందని కమిషనర్ పేర్కొన్నారు.కావున పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కోరారు.

**పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు**

1. నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాలు 2. దండిగేరి, పెద్దపడఖాన 20,21వ సచివాలయాలు 3. బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు 4. గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు 5. కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు 6. లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాలు



## కవిత స్థాపించిన 'టీఆర్ఎస్'పై స్పందించిన కేటీఆర్

తన సోదరి కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయని వ్యాఖ్యానించారు. భారతదేశంలో పాతికేళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు. కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు.

# కర్నూల్ నగరంలో డీజిల్,, పెట్రోల్ కొరతను నివారించాలి,,,,సిపిఐ



కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో స్పందన కార్యక్రమంలో 11:30 గంటలకు జిల్లా జాయింట్ కలెక్టర్ ని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ పి రామకృష్ణారెడ్డి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం వారు జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ కర్నూలు నగరంలో గత నాలుగైదు రోజులుగా డీజిల్ కొరత పెట్రోల్ కొరత తో ఆటో కార్మికులు హమాలీ సోదరులు గౌండ కార్మికులు చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే ఉద్యోగులు మధ్యతరగతి ప్రజలు గత నాలుగు ఐదు రోజులుగా వారి పడుపుతున్న బాధలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని మండుటెండలో లైన్లో నిలబడి ఎండ వడ తగలడంతో చాలామంది వడదెబ్బకు గురవుతున్నారని డీజిల్ పెట్రోల్ లేక గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడినప్పటికీ పెట్రోలు డీజిల్ దొరకక చాలా ఇబ్బందులు పడతా ఉన్నారు డీజిల్ పెట్రోల్ కొరతను నివారించాలని దీని దాపున కొంతమంది డీలర్లు బ్లాక్ మార్కెట్లకు తరలించి దాని ద్వారా అధిక సొమ్మును చేసుకుంటున్నారని నగరంలో చాలా వరకు పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయని కలెక్టర్ మంత్రిగారేమో కొరత లేదు అని చెబుతున్నప్పటికీ కర్నూలు నగరంలో ఇప్పటికీ కొన్ని బంకులు పెట్రోల్ బంకులుల డీజిల్ పెట్రోల్ దొరకక ప్రజలు చాలా ఇబ్బందులు పడతా ఉన్నారు కొంతమంది ప్రైవేటు వ్యాపారస్తులు పెద్ద పెద్ద క్యాన్లు తీసుకువచ్చి క్యాన్ల నిండా నింపుకొని బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల జేబులకు చిల్లులు పెడతా ఉన్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తక్షణమే పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడ కూడా కొరత లేకుండా చూసేటట్లు చూడాలని ప్రభుత్వంతో మాట్లాడి అధికంగా పెట్రోలు డీజీలను దిగుమతి అయ్యేటట్లు చూడాలని వారు జాయింట్ కలెక్టర్ ని కోరడం జరిగినది జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా కొరత లేదని ప్రతి రోజు రెండు నుంచి మూడు లక్షల లీటర్ల పెట్రోలు మరియు మూడు లక్షల నుంచి నాలుగు లక్షల లీటర్ల దాకా డీజీలు ఉత్పత్తి చేస్తున్నాం అయినప్పటికీ కొరత తీరడం లేదు కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా అభద్రతా భావానికి లోను కాకుండా వారికి తగినంత డీజిల్ తీసుకునేటట్లు అవగాహన కల్పిస్తామని ఎవరైనా అట్లా బ్లాక్ మార్కెట్కు తరలిస్తే మాకు మా దృష్టికి తీసుకురావాలని సిపిఐ నాయకులు తెలియజేశారు జాయింట్ కలెక్టర్ కలిసిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంబోలం శ్రీనివాసరావు మహేష్ నగర కార్యవర్గ సభ్యులు బిసన్న భాష రాముడు గిడ్డా రెడ్డి తదితరులు కలిశారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపు




**-గిరిజనుల తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువుల వైపు మరలించాలి.**

**-గిరిజనులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.**

**-గిరిజనులు బాల్యవివాహాలు చేసుకోవద్దు**

**-శివపురం గూడెంలో గిరిజనులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం..**

కొత్తపల్లి - నంది పత్రిక : గిరిజనులు విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని, గిరిజను పిల్లల తల్లిదండ్రులు వారిని ఉన్నత చదువులవైపు మరలించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి, ఆత్మకూరు ఇన్చార్జ్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జీ ఏ. శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జీ రాహుల్ అంబేద్కర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శివపురం గూడెం నందు గిరిజనుల హక్కులపై న్యాయ. విజ్ఞాన సదస్సును ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారంగా అధ్యక్షులు జి.కబడ్డీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. నల్సా! గిరిజన హక్కుల రక్షణ, అమలు) పథకం, 2015, సల్సా (జాగృతి పథకం 2025) లను గురించి వివరించామన్నారు. గిరిజన విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లు స్కాలర్ షేప్, హాస్టల్ సదుపాయాలు పొందే అవకాశం ఉందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కలవని సూచించారు. కాబట్టి గిరిజనులు వారి పిల్లలను చేతులలవాట్లకు దగ్గర కాకుండా చదువును అలవాటు చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం 1098, మహిళలకోసం 181, న్యాయ సహాయం కోసం 10100. చిన్నపిల్లల న్యాయ సహాయం కోసం 1098 హెల్ప్ లైన్ కోసం పై నెంటర్లను గిరిజనులు ఎలా. ఉపయోగించుకోవాలో అనే అంశాలను గిరిజనులకు వివరించామన్నారు. అదేవిధంగా గిరిజనులకు గల భూ హక్కు ద్వారా గిరిజనుల భూములు ఇతరులెవ్వరూ ఆక్రమించకుండా రక్షణ ఉంటుందన్నారు. గిరిజనులకు ఇతరుల లాగానే, సమాన హక్కు పొందే హక్కు కలదని సూచించారు. గిరిజనులు చట్టాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. గిరిజనుల అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గం అన్నారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుదలకు చదువే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, తహసీల్దార ఉమారాణి, ఎంపీడీఓ మేరి. ఎస్ఐ జయశేఖర్, ఐటిడిఏ వెలుగు ఏపిడి పిల్లా నాయక్, ఐటీడీఏ ఏపిఓ సురేష్ కుమార్ చెంచు మహిళా సమాఖ్య సీసీ యూసుఫ్, పారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు



# పెట్రోల్, డీజిల్ కొరత లేదు, వాహనదారులు ఆందోళన చెంది అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు నంది పత్రిక బ్యూరో.....పెట్రోల్, డీజిల్ కొరత లేదు, వాహనదారులు ఆందోళన చెంది అవసరానికి మించి కొనుగోలు చేయొద్దని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వాహనదారులకు సూచించారు. సోమవారం స్థానిక భూపాల్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నారాయణమూర్తి పెట్రోల్ బంక్ , అమ్మ హాస్పిటల్ వద్ద ఉన్న రిలయన్స్ పెట్రోల్ బంక్, గుత్తి పెట్రోల్ బంక్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 166 పెట్రోల్ బంక్ లు ఉన్నాయన్నారు. ప్రతి పెట్రోల్ పాయింట్ వద్ద విఆర్ఓ లు ఉండి పెట్రోల్ లోడ్ ఎంత వస్తుందనే వివరాలను ఖచ్చితంగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. క్యాన్ లు, డబ్బాలు, బ్యారెల్స్ తీసుకొని వస్తే పెట్రోల్ వేయొద్దని కలెక్టర్ షాప్ యాజమాన్యం వారిని ఆదేశించారు. గత 3 రోజుల నుండి చూస్తే ఇప్పుడు కొంచెం జన సమూహం తగ్గిందన్నారు. ఇప్పటి వరకు 15 కేసులు బుక్ చేశామని, 150 లీటరు డీజిల్, 200 లీటర్ల పెట్రోల్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. న్యూజా, తదితర ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని సాయంత్రం నాటికి 95 నుండి 100 వరకు లోడ్ రావడం జరుగుతుందన్నారు. తద్వారా పరిస్థితి అదుపులోకి వస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ అక్కడే ఉన్న వాహనదారులతో మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ఆందోళన పడి అవసరానికి మించి కొనుగోలు చేయొద్దన్నారు. ఇటువంటి సమయంలో వాహనదారులు కూడా అధికారులకు సహకరించాలని కలెక్టర్ వాహనదారులకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పెట్రోల్ బంక్ ల వద్ద జనాన్ని లేదా క్యూ ను నియంత్రించడానికి అవసరమైన పోలీస్ సిబ్బందిని ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంధన సరఫరాలో తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు..!

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

### సిపిఐ నాయకులు కే.జగన్నాథం పి.రామకృష్ణారెడ్డి



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 29వ వార్డు పార్టీ కార్యకర్తల సమావేశం రామచంద్ర నగర్ లో ఆదివారం రాత్రి 7 గంటలకు 29వ వార్డు ఇన్చార్జి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 52 వార్డులు ఉన్నాయని ఈ 52 వార్డుల కార్పొరేటర్లు వారి వారి సొంత ప్రయోజనాలు మరియు ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏ ఒక్క కార్పొరేటర్ ప్రజల కోసం గాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గాని ఏ ఒక్కరోజు మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో మాట్లాడినటువంటి దాఖలాలు లేవని నేడు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలిలో వినిపించాలి అంటే కచ్చితంగా కమ్యూనిస్టులు అవసరమని కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించడం ద్వారా పేద ప్రజల గొంతుగా నిలుస్తారని అలాగే మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కారం చేస్తూ వందల మందికి పట్టాలు ఇప్పించిన చరిత్ర మన పార్టీకి ఉన్నదని నిత్యం పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చెందే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి లో గొంతు వినిపించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని దాంట్లో భాగంగానే ఎప్పుడు ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతి వార్డుల లో పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాధవి నూర్జహాన్ గిడ్డయ్య ఆచారి సి రాముడు మధు ఇబ్రహీం మరియమ్మ భీమేశ్వరి మల్లేశ్వరి ఆచారి గౌస్ మసీద్ ముదలవారు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకు 27 వినతులు.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తెలుగుగంగ నీరు సక్రమంగా పంపిణీ చేయాలని, లీలా మహల్ కూడలి వద్ద కాలువ కోసం తవ్వారు శుభ్రం చేయాలని, గొల్లవాణిగుంటలో ఆక్రమనలను అపాలని, కోర్లగుంట శుభాష్ నగర్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని, లీలామహల్ సమీపంలో ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిష్కరించాలని, అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిసగకరించాలని, దోమలు ఎక్కువగా ఉన్నాయని, బిపిఎస్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, ఉన్నారు.

## అణగారిన వర్గాలకు చేరువుగ న్యాయ సేవలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు /జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి చేతుల మీదుగా సోమవారం న్యాయ సేవ సదన్ నందు న్యాయ సేవల వాహనాన్ని ప్రారంభించారు. ప్రజలకు న్యాయ అవగాహన, న్యాయ సహాయము, హక్కులపై చైతన్యం కలిగించడం కొరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ప్యాట్రన్ ఇన్ చీఫ్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ప్రతి ఒక్క జిల్లాకు ఒక న్యాయ సేవల వాహనాన్ని పంపిణీ చేశారని తెలిపారు. హక్కులపై ప్రజలలో చైతన్యం కలిగించే సాధనాలుగ ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్రతి మారుమూల ప్రాంతాలలో లోని బలహీన వర్గాల ప్రజలకు కూడా న్యాయాన్ని చెరువుచేశాల ఈ వాహనం ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ సదస్సులో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివరామచంద్రరావు న్యాయవాదులు ట్రైని న్యాయ వాదులు,సిబ్బంది పాల్గొన్నారు.




### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో సమావేశంలి

### జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్: 08562-246344 ఏర్పాటు



**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27 నంది పత్రిక :** జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లాలో ఇంధన సరఫరాపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు అయిన నయారా, రిలయన్స్ సంస్థలకు చెందిన పలు రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం కొరత ఏర్పడటం జరిగిందన్నారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు ఇంధన సరఫరాలో రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 242 పెట్రోల్ బంకులు ఉండగా, వీటికి వివిధ డిపోల నుంచి ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా జరుగుతోందన్నారు. అయితే గ్లోబల్ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో బల్క్ వినియోగదారులు రిటైల్ బంకులపై ఆధారపడటం పెరిగిందన్నారు. దీని వల్ల కొద్దిసమయంలోనే కొన్ని బంకులలో డీజిల్ పూర్తిగా అయిపోవడం, తద్వారా సరఫరా జాప్యం ఏర్పడి ఇతర బంకులపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ వివరించారు.జిల్లాలో న్యూజాకు చెందిన 95 బంకుల్లో 31 బంకులు, చెందిన 67 బంకుల్లో 17 బంకులు, ధీూజాకు చెందిన 63 బంకుల్లో 19 బంకులు, జుూూూ=/నయారా సంస్థకు చెందిన 14 బంకుల్లో 3 బంకులు, రిలయన్స్‌కు చెందిన 3 బంకుల్లో 1 బంకులో నిల్వలు లేకపోవడం గమనార్హం అన్నారు. మొత్తం 242 బంకుల్లో 71 బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ వినియోగానికి 10 శాతం అదనంగా ఇంధన సరఫరా చేయాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి పెట్రోల్ బంక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, సరఫరా మరియు అమ్మకాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (ఫోన్: 08562-246344) ఏర్పాటు చేయగా, ప్రతి ఆయిల్ కంపెనీకి ఉప కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఇంధన సరఫరా సమానంగా జరిగేలా తాత్కాలికంగా "రేషనలైజేషన్" విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ప్రకారం మూడు చక్రాల ప్యాసింజర్ ఆటోలకు ఎలాంటి పరిమితి లేకుండా డీజిల్ అందించనుండగా, కార్లు మరియు చిన్న సరుకు వాహనాలకు గరిష్టంగా 30 లీటర్లు, ప్రైవేట్ బస్సులు మరియు సరుకు రవాణా లారీలకు 100 లీటర్లు, వరికోత యంత్రాలకు 80 లీటర్ల వరకు మాత్రమే డీజిల్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు, ప్రజా రవాణా వాహనాలు, నీరు మరియు పాలు ట్యాంకర్లు, గ్యాస్ సిలిండర్ సరఫరా వాహనాలకు నిరంతర ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం డీజిల్ సరఫరా తహసీల్దార్ల సిఫార్సు మేరకు అనుమతించబడుతుందని తెలిపారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్స్‌లో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఇంధన కృత్రిమ కొరత అనేది తాత్కాలిక సమస్య మాత్రమే అని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా సమస్యాత్మకంగా ఇంధన సరఫరా జరగ బోదని తెలిపారు. అందుకుంతగిన అన్ని రకాల భద్రతా చర్యలను పోలీసు యంత్రాంగం చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రజాలను అనవసరంగా భయాందోళనకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు మరియు వాహనదారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించాలి..!





### వేసవిలో సీజనల్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి

**కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27 నంది పత్రిక** వేసవిలో అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని.. క్షేత్ర స్థాయిలో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి తోపాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవి మండుటెండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పెంచాలన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు.. ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ.. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి పౌరుడు ఖచ్చితమైన వివరాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు జనగణనలో సక్రమంగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తోడ్పడేలా అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ప్రొద్దుటూరు మండలం గోపవరంకు చెందిన టి. గోపాలకృష్ణ... ఎన్జీవో కాలనీకి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి తన స్థలంను ఆక్రమించి ఇల్లు నిర్మించారని.. తన స్థలంను తిరిగి తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వియన్ పల్లి మండలం తలపనూరు గ్రామంకు చెందిన ఎన్.రామకృష్ణ..

అతని భూమికి సంబంధించిన పాస్ బుక్కులు ఇప్పించి పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు. కడపకు చెందిన జె. నాగ మునెమ్మ... ఇంటి పన్ను కట్టుటకు తన ఇంటిని ఆన్లైన్ చేయ వలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

కడప రవీంద్ర నగర్ కు చెందిన షేక్ ఇంతియాజ్ అహ్మద్.. తన ఇంటర్ మార్క్ లిస్టును బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐ.టి. కాలేజీ నుండి ఇప్పించవలసిందిగా అర్జీ సమర్పించారు. జమ్మలమడుగుకు చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి.. తన స్థలాన్ని ఆన్లైన్ నందు శివారెడ్డికి పేరుకు మార్చవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, శివరామిరెడ్డి, జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.–.

# జర్నలిస్టులకు టోపీలు వాటర్ బాటిల్స్ పంపిణి...



### తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ డిప్యూటీ తహసిల్దార్ సత్యదీప్ దాతృత్వం

### నిత్యం ప్రజా సమస్యలపై తిరిగే జర్నలిస్టులు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

### జర్నలిస్టులకు సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పించేందుకు టోపీలు

**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :27: (నంది పత్రిక)** ప్రభుత్వ అధికారులకు ప్రజలకు నిత్యం ప్రజా సమస్యలపై తిరిగే పాత్రికేయులు వేసవిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని జూపాడుబంగ్లా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ సత్యదీప్ విలేకరులను కోరారు. సోమవారం మండల కేంద్రమైన జూపాడుబంగ్లా తహసిల్దార్ కార్యాలయం నందు పాత్రికేయులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి టోపీలు,వాటర్ బాటిల్, గ్లూకోస్ బాటిల్ ను డిప్యూటీ తహసిల్దార్ సత్యదీప్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు విలేకరులు ఎండను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వహిస్తున్నారని వారు అన్నారు. పాత్రికేయులు విధుల పట్ల అంకితభావంతో పనిచేసే క్రమంలో వేసవిని కూడా దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదం తో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు విలేకరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న, మండల పాత్రికేయులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కృతిమ కొరత సృష్టించారు




## కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజీల్ సంక్షోభం పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కర్నూలు నగరంలో డీజిల్ కొరత కారణంగా పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు. అనంతరంకర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్దకు స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూకేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజీల్ సంక్షోభం. కృతిమ కొరత... దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ సంక్షోభం మొదలైంది.మూడు రోజులుగా ఈ సమస్య మరింత తీవ్రమైంది. అయినా ప్రభుత్వంలో మాత్రం కనీసం చలనం లేదు..మా పార్టీ ఎంపీలు కేంద్ర మంత్రిని సంప్రదిస్తే, ఎక్కడా సరఫరాలో లోటు లేదని, ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్ లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారు. మరి అలాంటప్పుడు ఇక్కడ పెట్రోల్, డీజిల్ కొరత ఎందుకు ఏర్పడింది అని అన్నారు..అందుకు కారణం ఒక్కటే డీలర్లు స్టాక్ అట్టి పెట్టుకుంటున్నారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగానే, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారని ప్రచారం జరుగుతుండడంతో, డీలర్లు స్టాక్ ఉంచేస్తున్నారని, ఈ విషయం తెలిసి కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమాచారం..అందుకే రివ్యూ కూడా చేయకుండా, కేవలం లీక్‌లతో సరి పెడుతున్నారు...అంటే, అటు డీలర్లు, ఇటు ప్రభుత్వం కుమ్మక్కు కావడంతో, మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది.ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలో కృతిమ కొరత సృష్టించారు అని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు..రాష్ట్రంలో 4,510 బంక్‌లు ఉండగా, 70 శాతం వాటిలో నో స్టాక్ బోర్డు పెట్టారు..నిజానికి పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో కూడా ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు. సరఫరాలో సంక్షోభం లేదు. కేవలం మన దగ్గర మాత్రమే ఈ పరిస్థితి ఉందంటే.. ఇందులో కచ్చితంగా ప్రభుత్వం, డీలర్లు కుమ్మక్కయ్యారని చెప్పడానికి నిదర్శనంలా నిలుస్తోంది..మరోవైపు తాము ఏ మాత్రం సరఫరా తగ్గించలేదని కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి చెప్పడం, ఇక్కడ ప్రభుత్వ కుట్రను రుజువు చేస్తోంది వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు , పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి వ్యక్తం చేశారు..

## ట్రాన్స్ జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ఉచిత మెడికల్ క్యాంపు




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు /జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం న్యాయ సేవ సదన్ నందు ట్రాన్స్జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి ట్రాన్స్జెండర్ల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలియజేశారు. ట్రాన్స్ జెండర్ పర్సన్స్ యాక్ట్ 2019 చట్టంలోని ముఖ్య అంశాలను వివరించారు.విద్య, ఉద్యోగం,వైద్యం, ప్రజా సేవలలో వివక్ష ను నిషేధించిన విషయాన్ని తెలియజేశారు.కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ ట్రాంజెండర్స్ కు గల వివిధ గవర్నమెంట్ పథకాల గురించి వివరించారు. కొంతమంది ట్రాన్స్ జెండర్స్ జిల్లా జడ్జి కి వారికి టీజీ ఐడి కార్డులు, రేషన్ కార్డులు లేవని తెలిపారు. ఎవరికైతే టీజీ కార్డులు రేషన్ కార్డులు లేవో వారు వారి పేర్లను వారి చిరునామా మొదలగు వివరాలను తమ ఆఫీసుకు పంపిస్తే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి టీజి కార్డులు మరియు రేషన్ కార్డులు ఇప్పించే లా కృషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులు మరియు ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రైస్ ఫాతిమా మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ అందరూ ఐడి కార్డ్స్ టిజి ఐడిల నేషనల్ పోర్టల్ లో అప్లై చేసుకొంటే వస్తాయని తెలిపారు. కొంతమంది ట్రాన్స్ జెండర్స్ కు ఐడి కార్డ్స్ జిల్లా జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రామ శిరీష మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ వారి ఆరోగ్యం కోసం ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరారు ఏదైనా జబ్బు వచ్చిన వెంటనే సంబంధిత డాక్టర్ దగ్గరికి వెళ్లి ఆంటీబయాటిక్స్ తీసుకోవడం ద్వారా రోగాన్ని త్వరగా నయము చేసుకోవచ్చు అని తెలిపారు. అనంతరం జిల్లా జడ్జి చేతుల మీదుగా ట్రాంజెండర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభింపజేశారు. ఈ మెడికల్ క్యాంపులో ట్రాంజెండర్లకు బిపి, షుగర్ మరియు ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్జెండర్ల లీడర్లు వీణా రెడ్డి, శ్రీవాణి, పావని, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు .



# ఒక దేశం , ప్రాంతం అభివృద్ధి విద్యుత్తు పై ఆధారపడి ఉంటుంది

## కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**ఒక దేశం , ప్రాంతం అభివృద్ధి విద్యుత్తు పై ఆధారపడి ఉంటుంది అని కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం ఓర్వకల్లు మండలం పిన్నాపురం లో గ్రీన్కో సంస్థ పవర్ ప్రాజెక్టును కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి సందర్శించారు. ఇంటెగ్రేటెడ్ రెన్యూలబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన అనంతరం గ్రీన్కో కార్యాలయం లో మీడియా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యుత్ ఉత్పత్తిలో లోనే ప్రత్యేకమైనది మరియు ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్ట్ , పిన్నాపురం, కర్నూలు జిల్లా కు చెందినది అని అన్నారు .ఒక దేశము ఒక ప్రాంతము అభివృద్ధి చెందాలంటే విద్యుత్తు చాలా అవసరమని తెలిపారు. ఒక విద్యుత్ ప్రాజెక్టు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వము,రాష్ట్ర ప్రభుత్వము అనుమతి , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతి మరియు చాలా అనుమతులు అవసరమవుతాయని వీటి అన్నిటిని అధిగమించి పవర్ ప్రాజెక్టును నెలకొల్పాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మా బృందం గ్రీన్కో సంస్థల ఆహ్వానం మేరకు పిన్నాపురం పంప్డ్ స్టేషన్ ను చూసామని ఇది ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ అని దీనిని నిర్మాణం చేసిన గ్రీన్ కో సంస్థను అభినందించారు. కర్ణాటకలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి చేసే విద్యుత్తు మరియు ఇతర రాష్ట్రాల సరఫరా విద్యుత్తును వినియోగించుకుంటూ విద్యుత్ సమస్య లేకుండా పని జరుగుతున్నదని అని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాల దృష్ట్యా పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కేంద్రం కర్ణాటకలో కూడా కేవలం 125 ఎకరాలలో 3000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు శరావతిలో ఏర్పాటు జరుగుతూ ఉన్నదని త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కర్ణాటకలో గ్రీన్ కో వారి పవన విద్యుత్తు, సోలార్ విద్యుత్ ఉన్నాయని తెలిపారు.వీటి ద్వారాలభించే విద్యుత్తు ఒక్కొసారి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆగిపోయే అవకాశం ఉందని, బొగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును 30 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి



చేయరాదని మరియు పూర్తిగా ఉత్పత్తి నిలిపి వేయాలని ప్రభుత్వాలు నిర్ణయించి ఉన్నాయి. పంప్డ్ స్టోరేజ్ ద్వారా అధిక లోడ్ విద్యుత్తు అవసరమైనప్పుడు కూడా విద్యుత్ సమస్య ఉండదని తెలిపారు.గ్రీన్కోవారు ఆంధ్రప్రదేశ్ , రాజస్థాన్,గుజరాత్,కర్ణాటక వంటి రాష్ట్రాలలో విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పి దేశ అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి కర్ణాటకకు చెందిన రాజె గౌడ రెన్యువల్ ఎనర్జీ చైర్మన్ , గౌరవ్ గుప్తా అడిషనల్ సి ఎస్ మరియు ఎనర్జీ సెక్రటరీ, గ్రీన్ కో ఎండి చలమల శెట్టి అనిల్ , మహేష్ మొదలగు గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీత ఫిల్లింగ్ స్టేషన్‌లో తహసీల్దార్ తనిఖీ.



**వెలుగోడు, ఏప్రిల్ 27 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని సీత ఫిల్లింగ్ స్టేషన్‌లో సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజల్ నిల్వలను పరిశీలించి సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ఇంధన పంపిణీ సక్రమంగా నిర్వహించాలని యాజమాన్యానికి సూచించారు. ద్విచక్ర వాహనాలకు 2 నుంచి 3 లీటర్లు, కార్లకు 10 నుంచి 15 లీటర్లు, వ్యవసాయ వాహనాలకు 50 లీటర్ల వరకు ఇంధనం అందించాలని. అలాగే 'నో స్టాక్' బోర్డులు పెట్టకూడదని స్పష్టం చేశారు, ప్రజలకు నిరంతరం ఇంధనం అందుబాటులో ఉండేలా సరఫరా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించాలని తహసీల్దార్ సూచించారు.

# జలధార – జలహారతి కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## స్వీయ గణన నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**జలధార – జలహారతి కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎంపిడిఓ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి రీ సర్వే, జలధార – జలహారతి, వీబీ జీ రామ్ జీ పథకం కింద లేబర్ మొబైలైజెషన్, సెన్సస్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలధార – జలహారతి కు సంబంధించి ఫారం పాండ్స్, పెర్కోలేషన్ ట్యాంకుల మరమ్మతుల పనుల గుర్తింపు ప్రక్రియలో కృష్ణగిరి, ఆలూరు మండలాలు మాత్రమే బాగా చేశారన్నారు. ఆదోని, చిప్పగిరి, దేవనకొండ, కౌతాళం, కర్నూలు, వెల్దుర్తి, కోడుమూరు, మద్దికెర ఈస్ట్, మంత్రాలయం, గూడూరు మండలాలు వెనుకబడి ఉన్నారన్నారు. చెక్ డ్యామ్స్, పర్కోలేషన్ ట్యాంక్స్ పాతవి ఉంటే, రిపేర్స్ అవసరమైనవి గుర్తించి వాటిని రేపటిలోగా పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీబీ జీ రామ్ జీ పథకం కింద కూలీలకు పనులు కల్పించడంలో కృష్ణగిరి, పెద్దకడబూరు, మంత్రాలయం, గూడూరు తదితర మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. వీటిని మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. దేవనకొండ, వెల్దుర్తి, కౌతాలం, ఆస్పరి, ఆదోని వంటి మండలాలు మెరుగ్గా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండలం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని, దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎంపీడీవో లు, ఏపీవో లు, ఫీల్డ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకుంటూ కూలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కూలీల సంఖ్య పెరిగితేనే 'జలధార-జలహారతి' పనుల్లో పురోగతి కనిపిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని



ఆదేశించారు.జిల్లాలో జనగణన కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి స్వీయ గణన నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.డీఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, లబ్ధిదారులతో నిర్దేశించిన లక్ష్యం మేరకు స్వీయ గణన చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే కి సంబంధించి డ్రాఫ్ట్ పట్టా దార్ పాస్ పుస్తకాల ఈ–కెవైసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తప్పుల ఉన్న వాటికి కరెక్షన్ చేసి ఈ కెవైసి పూర్తి చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డి ఆర్ ఓ చిరంజీవి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల పై ఆర్డీఓ, తహసీల్దార్ తనిఖీ



**బనగానపల్లె ఏప్రిల్ 27నందిపత్రిక** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సోమవారం ఆర్డీఓ, తహసీల్దార్ స్టానిక పెట్రోల్ బంకు లలో తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెట్రోల్ బంకు ల్లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి యజమానులకు పలు సూచనలు చేశారు. వాహనదారులకు అవసరం మేరకే పెట్రోల్, డీజీల్ నింపండి, ఒక వ్యక్తి బైక్ కు 2 లీటర్ల పెట్రోల్, 10 లీటర్ల డీజీల్ మాత్రమే పట్టండి, డీజీల్, పెట్రోల్ క్యాన్లకు నింపద్దోని సూచించారు. బంకులకు నో స్టాక్ బోర్డులు పెడితే చర్యలుంటాయని సూచించారు. ఇదిలా ఉండగా గత మూడు రోజులుగా పెట్రోల్ డీజీల్ కొరత ఉందని బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టిన నేపథ్యంలో అధికారులు తనిఖీ చేపట్టడంతో బంకు లు యధావిధిగా పెట్రోల్, డీజీల్ పడతారని వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## జిల్లాలోడీజిల్ పెట్రోల్ కొరత లేదు ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి

**పాలకొల్లుబ్యూరో చీఫ్ ఏప్రిల్ 27,నంది పత్రిక** జిల్లాలో డీజిల్, పెట్రోల్ కొరత లేదని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంధనాన్ని అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో డీజిల్, పెట్రోల్ సరఫరాపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నదని తెలిపారు. సోమవారం జాయింట్ కలెక్టర్ పెనుమంట్ర మండలంలోని పొలమూరు, నత్త రామేశ్వరం, మార్టేరు మరియు పాలకొల్లులో సుడిగాలి పర్యటన నిర్వహించి పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా బంకుల్లో స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి, అందుబాటులో ఉన్న ఇంధన నిల్వలపై సమగ్రంగా సమీక్షించారు. రైతులకు, రవాణా వాహనాలకు డీజిల్, పెట్రోలు సరఫరా ఎలా జరుగుతున్నదన్న అంశంపై రైతులు, వాహనదారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేదని, ప్రజలు అపోహలకు లోనుకాకూడదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మత్స్యశాఖ, వ్యవసాయశాఖలు జారీ చేసిన కూపన్ల ఆధారంగా రైతులకు డీజిల్ సరఫరా చేయాలని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు జారీ చేసిన కూపన్లను పరిశీలించారు. రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ పనులు అంతరాయం లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అవసరాలకు మినహా ప్లాస్టిక్ డబ్బాలు, కాన్లలో డీజిల్ ఇవ్వకూడదని, అక్రమంగా ఇంధనాన్ని నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే డీజిల్ కోసం వాహనాలు ఎక్కువసేపు క్యూలైన్లలో నిలవకుండా తగిన చర్యలు తీసుకుని నిరంతర సరఫరా కొనసాగించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెట్రోల్ బంక్ యజమానులు సరఫరా నిర్వహించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ఈ పర్యటనలో ఆర్డీఓ దాసిరాజు, పెనుమంట్ర తహసీల్దార్ వై.రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత సమస్య సాంకేతిక కారణాల వల్ల ఏర్పడింది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని మోహన్ ఫిల్లింగ్ స్టేషన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌లోని రికార్డులను పరిశీలించిన అనంతరం, డీజిల్ కోసం క్యాన్లతో వచ్చిన వినియోగదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి అవసరాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు, అధికారుల ద్వారా కూపన్లు అందుతున్నాయా, ఎలాంటి సమస్యలు ఉన్నాయా అనే విషయాలపై వివరాలు తెలుసుకుని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని, అవసరమైన మేరకే ఇంధనం కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలో సరిపడినంత డీజిల్ అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, సమస్య పరిష్కారం కోసం ఆయిల్ కంపెనీలైన ఐఓసీఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రతినిధులతో నేరుగా చర్చలు జరిపినట్లు తెలిపారు. జిల్లాకు మొత్తం 43 ఆయిల్ ట్యాంకర్ల ద్వారా సుమారు 3.80 లక్షల లీటర్ల ఇంధన సరఫరా జరగనున్నదని, అందులో ఇప్పటికే 10 ట్యాంకర్లు చేరుకున్నాయని, మిగిలిన 33 ట్యాంకర్లు అదే రోజు సాయంత్రానికి చేరుకునేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రబీ సీజన్ నేపథ్యంలో జిల్లాలో సుమారు 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట కోతలు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియలో 1,675 హార్వెస్టర్ యంత్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ యంత్రాలకు రోజుకు సుమారు ఒక లక్ష లీటర్ల వరకు డీజిల్ అవసరం ఉంటుందని వివరించారు. హార్వెస్ట్ యంత్రాలకు ఎటువంటి ఇంధన లోటు రాకుండా ఆయిల్ కూపన్లు జారీ చేస్తున్నామని, వ్యవసాయ మరియు ఆక్వా రంగాలకు చెందిన రైతులకు సాగులో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, రైతు సేవా కేంద్రాల ద్వారా టోకెన్లు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు లేదా వినియోగదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కాల్ సెంటర్‌ను సంప్రదించాలని, ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత అధికారుల ద్వారా తక్షణ పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంధన పంపిణీ వ్యవస్థను క్రమబద్ధంగా నిర్వహించేందుకు ప్రతి పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని టాస్క్‌ఫోర్స్ విధానంలో నియమించి, అన్ని శాఖల సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. త్వరలోనే సమస్య పూర్తిగా పరిష్కారమై సాధారణ పరిస్థితులు నెలకొనేలా జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నదని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా అక్రమంగా ఆయిల్ నిల్వలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద నిరంతరం పోలీస్ పర్యవేక్షణ కొనసాగుతుందని, వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ అవసరమైన ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ రఘువీర్ విష్ణు, తహసీల్దార్ రావి రాంబాబు, మోహన్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని, రెవెన్యూ మరియు పోలీస్ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

**కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**పీజీఆర్ఎస్ లో అందిన అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి,నాణ్యమైన పరిష్కారాలనుఅందించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాపంచాయతీ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్‌లో 109 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 40 దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను వినిపించుకున్నారు. కొన్ని అంశాలపై తక్షణ పరిష్కారం కోసం వెబ్ఎక్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్ణీత గడువు లోపల పూర్తి స్థాయి పరిష్కారం అందించాలని సూచించారు. అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యల అసలు స్వరూపాన్ని అర్థం చేసుకుని చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలు పునరావృతం కాకుండా స్థిరమైన పరిష్కారాలను అందించాలని ఆదేశించారు. భీమవరానికి చెందిన రమాదేవి 2017లో టిడ్కో గృహం కోసం రూ.25,000 డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించానని, అయితే రసీదు ఇవ్వలేదని, ప్రస్తుతం తిరిగి తన డబ్బు పొందేందుకు సహాయం చేయాలని కోరారు. ఆచంట మండలం కరుగోరుమిల్లి బోళ్ళవారిపాలెం-కండెల్లివారి పేట గ్రామాలకు చెందిన ప్రజలు 2002లో నిర్మించిన ప్రధానమంత్రి సడక్ యోజన రహదారి ప్రస్తుతం దెబ్బతిన్నందున కొత్త రహదారి నిర్మించాలని అర్జీ సమర్పించారు. లిభీమవరం బేతానిపేటకు చెందిన శ్రీమతి చిన్నం కుమారి తన భర్త మరణంతో జీవనాధారం లేకుండా పోయిందని, వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు. కాళ్ల మండలం కాళ్ల గ్రామానికి చెందిన పోసింశెట్టి బీమన్న తన భూమిని పొరుగువారు ఆక్రమించుకున్నారని, సర్వే చేసి సరిహద్దులు నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. భీమవరం 26వ వార్డుకు చెందిన బి.దేవి తన భర్త మరణంతో పిల్లలతో అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, గృహ స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పశువుల త్రాగునీటి కోసం నీటి తొట్టి ఏర్పాటు



**బనగానపల్లె ఏప్రిల్ 27నందిపత్రిక** యాగంటి సమీపంలోని మారునీళ్ల చెలిమే దేవస్థానం వద్ద పశుపక్షాదుల వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం ట్రస్ట్ బోర్డు వారు వాటికోసం త్రాగడానికి నీటి తొట్టిని ఏర్పాటు చేశారు. ఈ తొట్టిని సోమవారం బనగానపల్లి గ్రామీణ సీఐ మంజునాథరెడ్డి ప్రారంభించారు వేసవిలో మూగజీవాలు ఎండ తీవ్రతను భరించడం కష్టమైన తరుణంలో వాటి దాహాన్ని తీర్చడానికి మారునీళ్ల చెలిమి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బత్తుల రామకృష్ణారెడ్డి బత్తుల రామ్మోహన్ రెడ్డి బత్తుల రమణారెడ్డి నీటితోట్టిని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని ఈ సందర్బంగా సిఐ మంజునాథరెడ్డి వారిని అభినందించారు.

# పక్కా ప్రణాళికతో పారిశుద్ధ్య పనులు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### విధుల్లో క్రమశిక్షణ, చిత్తశుద్ధి తప్పనిసరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర పరిధిలో పారిశుద్ధ్య పనులను పక్కా ప్రణాళికతో చేపట్టాలని, ప్రతి శానిటేషన్ డివిజన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ స్వీయ నిర్ణయాలతో తనదైన శైలిలో పనితీరు కనబర్చాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధుల్లో బాధ్యత, క్రమశిక్షణ, చిత్తశుద్ధి అత్యంత కీలకమని, పనిలో ప్రతిభ కనబర్చాలంటే ఇవే ప్రధానమని తెలిపారు. పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది ఉదయం 5 గంటలకల్లా విధుల్లో ఉండాలని, కార్మికులకు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ వేయించి 5:30 గంటలకల్లా విధుల్లోకి పంపాలని ఆదేశించారు. యూనిఫాం ధరించడం తప్పనిసరిగా ఉండాలని, రక్షణ పరికరాలు, పనిముట్లు వినియోగిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. ప్రతి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తన పరిధిలోని సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, స్వీయ నిర్ణయాలతో పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేయాలన్నారు. ప్రతి వార్డులో ట్రిపుల్ ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, తొలి దశలో రెండు మైక్రో పాకెట్స్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాలని తెలిపారు. 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిన్ పాయింట్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది చేతులతో చెత్త సేకరించరాదని, డస్ట్‌బిన్లు, పుష్‌కార్ట్ల ద్వారానే చెత్త సేకరణ జరగాలని సూచించారు. అన్న క్యాంటీన్లను ప్రతిరోజు పరిశీలించి స్వచ్ఛత పనులు చేపట్టాలని, నగర ప్రవేశాలు, జాతీయ రహదారుల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి చెత్త సేకరణ వాహనానికి హానికరమైన వ్యర్థాలను సేకరించడానికి కొత్తగా అమర్చనున్న బాక్స్ ట్రైయల్ వాహనాన్ని కమిషనర్ పరిశీలించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యువ పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 27,నంది పత్రిక** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, నూతనంగా పరిశ్రమలు స్థాపించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సమగ్ర మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో వశిష్ట సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన "ఇండస్ట్రియల్ గైడెన్స్ అండ్ కన్సల్టేషన్ సెంటర్"ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అనుమతులు, లైసెన్సులు, సర్టిఫికెట్లు, సబ్సిడీలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ ద్వారా ఒకే చోట అన్ని సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, దీని ద్వారా పారిశ్రామికవేత్తలు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ సేవలను పొందగలరని తెలిపారు. దీంతో అనవసరమైన ఆలస్యం, ఖర్చులు తగ్గుతాయని, పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆమె, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అధికారులు అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక సూచనలు అందిస్తూ లైసెన్సుల మంజూరును వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో పారిశ్రామిక వృద్ధి సాధించడానికి, కొత్త యూనిట్ల స్థాపనకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, ఆర్థిక సహాయం వంటి అంశాలలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. యువత ఉద్యోగ సృష్టి దిశగా ముందుకు రావాలని, స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మార్గదర్శక కేంద్రాన్ని సందర్శించిన పారిశ్రామికవేత్తల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతిరావు స్వీకరించారు. అందులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించిన 6 దరఖాస్తులు, రిసార్ట్ యూనిట్‌కు సంబంధించిన 1 దరఖాస్తు, ప్లాస్టిక్ తయారీ యూనిట్లకు సంబంధించిన 2 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** జిల్లాలో చారిత్రక వారసత్వాన్ని, మహనీయుల సేవలను స్మరించుకుంటూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ఉత్సవాలను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరై, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు అమరావతిని రాజధానిగా చేసుకొని కృష్ణా, గుంటూరు ప్రాంతాలను సమర్థవంతంగా పరిపాలించిన గొప్ప జమీందారు అని తెలిపారు. ఆయన పరిపాలనలో ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, సమాజ అభివృద్ధికి అనేక సేవలు అందించారని పేర్కొన్నారు. అమరావతి, మంగళగిరి, చేబ్రోలు, పొన్నూరు, విజయవాడ, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలలో అనేక దేవాలయాలను నిర్మించి, వాటి అభివృద్ధికి కృషి చేసిన ధార్మికపరుడు అని వివరించారు. ఆయనను అమరావతి పట్టణ ఆధునిక నిర్మాతగా, దూరదృష్టి గల పాలకుడిగా, పరోపకారిగా చరిత్ర గుర్తించిందని చెప్పారు. ఇటువంటి మహనీయుల జీవితాలు, వారి సేవలు ప్రస్తుత తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా సమాజంలో చారిత్రక చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిల్లా పర్యటక శాఖ అధికారి ఏ.వెంకట అప్పారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ లో ఏర్పాటు చేసిన ఇంధన సమస్యల పరిష్కార కంట్రోల్ రూమ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

### ఇంధన సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నంబర్లలో 8121676633, 08816-299066 సంప్రదించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** జిల్లాలో రైతులకు అవసరమైన ఇంధన సరఫరా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా తనిఖీ చేశారు. సివిల్ సప్లైస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లాలోని రైతులు, ఆక్వా సాగుదారులు, కోత యంత్రాల యజమానులు తమ డీజిల్ అవసరాలను సులభంగా తెలియజేసుకునే అవకాశం కల్పించబడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాల్ సెంటర్‌ను సంప్రదించిన వారికి సంబంధిత రైతు సమైక్య కేంద్రాల ద్వారా ఆయిల్ కూపన్లు జారీ చేసి, అవసరమైన ఇంధనాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులు తమ అవసరాలు, సమస్యలను తెలియజేయడానికి 8121676633, 08816-299066 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, సంబంధిత విఆర్వోలు మరియు ఇతర అధికారులకు సమాచారాన్ని చేరవేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసుల వివరాలను జిల్లా సరఫరా అధికారి ఎన్.సరోజను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం లేకుండా సమర్థవంతంగా స్పందించాలని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ధాన్యం సేకరణ, ఎల్‌పీజీ సరఫరా, డీజిల్ పంపిణీ వంటి అంశాలలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సేవలను పారదర్శకంగా, సమయపాలనతో అందించడం ద్వారా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సివిల్ సప్లైస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలి.**

**పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో వచ్చిన అర్జీలు 203.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 27నంది పత్రిక జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐఏయస్ చింతకింది శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలు ఓర్పుతో విని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరగా పరిష్కరించడమే అధికారులు ప్రధమ బాధ్యత అని అన్నారు. అర్జీలు పెండింగులో ఉండకుండా చూసుకోవాలని, పరిష్కార ప్రక్రియలో పారదర్శకత ఉండాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదుపై బాధ్యతగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు సమస్యలను పరిష్కరించే సమయంలో శాఖలు మధ్య సమన్వయం అత్యంత అవసరమని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. భూమి వివాదాలు, సంక్షేమ పథకాలు, ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు వంటి అంశాలుపై వచ్చిన అర్జీలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని అన్నారు.కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామ నివాసి ఈర్లగడ్డ చంద్ర నా రిజిస్ట్రేషన్ స్థలాన్ని ఆక్రమణకు గురైంది అని విచారణ చేసి నా భూమిని ఇప్పించాలని కోరారు, ఏలూరు - వైయస్ఆర్ కాలనీ నివాసి మిడతా నాగరాజు మా వీధిలో వీధికుక్కలు బెడద చాలా ఎక్కువగా ఉందని పరిష్కారం చెయ్యాలని కోరారు, కైకలూరు మండలం కైకలూరు చెందిన పి.టి.వి. పెద్దిరాజు గ్రామ పంచాయతీకి కొన్ని వర్కులు



చేసియున్నానని, బిల్లులకు సొమ్ములు చెల్లించాలని కోరారు, నూజివీడు మండలం ముక్కొల్లుపాడు చెందిన తోట రామప్రసాదు నా భూములకు కొలతలు, సరిహద్దులు నిర్ణయించాలని కోరారు, రెవిన్యూ క్లినిక్ లు మండలాలు వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసి అర్జీలను స్వీకరించారు. వీటిలో భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే తిరిగి చెయ్యాలని, తదితర ఇతర భూసమస్యలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి.నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు..

# శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవితం స్ఫూర్తిదాయకం.

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 27నంది పత్రిక : జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 1761 సంవత్సరంలో వాసిరెడ్డి వంశంలో జన్మించారని, కృష్ణా-గుంటూరు ప్రాంతంలో ప్రభావశీలమైన జమీందారీ కుటుంబానికి చెందిన వారని చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నారని అన్నారు. ఆయన మొదట చింతపల్లి నుండి పాలన నిర్వహించి, తరువాత అమరావతిని తన రాజధానిగా స్థాపించి, ఆయన పరిపాలనలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండి, ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యంగా సాగునీటి వనరులు, వ్యవసాయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారని అన్నారు.



18వ శతాబ్దం చివరి మరియు 19వ శతాబ్దం ప్రారంభ కాలంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అమరావతిని అభివృద్ధి చేయడం ద్వారా దానికి సాంస్కృతిక మరియు పరిపాలనా ప్రాముఖ్యతను తీసుకొచ్చారని అన్నారు. ప్రజాకేంద్రీకృత పరిపాలన ఆయన ప్రత్యేకత అని ప్రజలు సంక్షేమం, స్థిరత్వం, ఆర్థికా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. వ్యవసాయం మరియు సాగునీటి అభివృద్ధి ద్వారా ప్రజలు జీవనోపాదిని మెరుగుపరిచారని అన్నారు. ఆలయాలు, కళలు, సాహిత్యానికి గొప్ప ఆశ్రయ దాత అని అనేక దేవాలయాలు పునర్నిర్మాణం, అభివృద్ధి చేపట్టి, సాంస్కృతిక విలువలను పెంపొందించి పండితులను, కవులను ప్రోత్సహించారన్నారు. ఆయన నాయకత్వం మంచి పరిపాలన, ఔదార్యం, ప్రజా సేవకు అంకితభావానికి ప్రతీక. నేటి పరిపాలనలో కూడా ఆయన విలువలు ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏయస్ చింతకింది శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇన్చార్జి ఆర్డీవో ఐ.కిశోరు, డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా టూరిజం మేనేజరు యస్.పట్టాభి రామన్న, యస్సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, వివిధ శాఖలు జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పాత్రికేయుల ఇంటి స్థలాలు నీటిమీద రాతలేనా.

**ప్రభుత్వాలు మారుతున్నా పాత్రికేయులకు స్థలాలు ఇవ్వరా.**

**శ్రీనివాస్ సెంటర్ లో సీఎం నారా చంద్రబాబు హామీ ఏమైంది.**

**అధికారంలోకి వస్తే పాత్రికేయులకు ఉచితంగా త్రిభుల్ బెడ్ రూమ్ హామీ,హామీనేనా.**

**కర్నూలు కు వెళ్ళే రహదారిలో ఉన్న 10 ఎకరాల స్తలం పాత్రికేయులకు కేటాయించండి.**

నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 27 ( నంది పత్రిక ) ప్రపంచంలో ప్రభుత్వాలకు,ప్రజలకు వారదులు గాఉండేదిపాత్రికేయులు.కరోనా,విపత్తులు,గొడవలు,ప్రమాదాలు, చలి,ఎండా,వర్షాలకు బయటపడకుండా ప్రాణాలకు లెక్కచేయకుండా పైసా జీతాలు లేకున్నా ప్రపంచంలో జరిగే వింతలు,విశేషాలు క్షణాల్లో చేరవేయడం దైవంగా భావిస్తారు.కుటుంబసమస్యలు కళ్ళ ముందు కనపడుతున్నా,పాత్రికేయ వృత్తిలో కష్టాలు,ఆర్థిక సమస్యలు,కుటుంబ భారం,పిల్లల చదువులు,పెళ్ళిళ్ళు అవేవి పట్టించుకోకుండా 365 రోజులు వార్తలు,వార్తలు అనే పనిలో నిమగ్నమవుతారు.సమాజంలో ప్రతి ఒక్కరి కల సొంతింటి కల అన్నది అందరికీ తెలిసిందే.ఆ కళ నెరవేర్చాలని వస్తున్న అన్ని ప్రభుత్వాలకు వినతి పత్రాలకే పరిమితం అవుతున్నాయి.నోటికాడికి వచ్చిన అవకాశాలు చేజారిపోతుండడంతో వయసు భారంతో సొంతింటి కల నెరవేరడం లేదనే దిగులు పాత్రికేయుల్లో మొదలైంది.అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నచందంగా నోటి కసికి వచ్చిన ముద్దను కొందరు పక్కదారి పట్టిస్తుండడం ఆవేదన కల్గిస్తుంది.నంద్యాలలో ఎన్నికల సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు శ్రీనివాసనగర్ లో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరికీ ఉచితంగా త్రిభుల్ బెడ్ రూమ్ ఇస్తానని హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి.పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడేషన్ సమస్య కొందరిలో ఉంది.కంపెనీల టార్గెట్ విపరీతం కావడంతో కొందరు వయసు పై బడడంతో సోషల్ మీడియా వైపు మొగ్గుచూపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించే స్థలాలు కానీ, టిడ్కో గృహాలు రావాలంటే అక్రిడరేషన్ ప్రామాణికం అంటున్నారు.వాస్తవానికి ఇవేవీ లేని రాజకీయ నేతల అనుచరులకు,కార్యకర్తలకు,అనుమాయి లకు ఇష్టం వచ్చినట్టుగా ఒకొక్కరికి రెండు,మూడు స్థలాలు ఇస్తారు కానీ పాత్రికేయులకు ఇచ్చేటప్పటికీ నిబంధనలు గుర్తుకు వస్తాయి.గతంలో చాభోలు రాస్తా లో కొందరికి మహిళల పేరుతో ఇచ్చిన మాట వాస్తవం.అదికూడా ప్రముఖ విద్యాసంస్థల అధినేత నాగిరెడ్డి కేశవ రెడ్డి ఆ స్థలానికి సొంత డబ్బులు చెల్లించడంతో అప్పటి గృహ నిర్మాణ శాఖా మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కొందరు పాత్రికేయులకు స్థలాలు ఇచ్చారు.పాత్రికేయులు మాత్రం మేము గత 30 నుంచి 40 ఏళ్లుగా పనిచేస్తున్నాము,మాకు ప్రభుత్వ పరంగా పాత్రికేయుల పేరిట స్థలాలు ఇవ్వాలని వచ్చిన ప్రతి రాజకీయ నాయకులకు వినతి పత్రాలు ఇవ్వటమే సరిపోతుంది.ప్రస్తుతం కంపెనీలు కానీ ప్రభుత్వాలు కానీ ఒక్క పైసా ఇవ్వడం లేదు.రాష్ట్రంలో ఎందరికో నెలకు 5 వేలు ఇస్తున్నారు,ఆ విధంగా 20 ఏళ్ల పని చేసిన వారికి గౌరవ వేతనం ఇవ్వాలని విగ్నేప్తి చేస్తున్నా చూస్తాం,చేస్తాం అనే సమాధానం తప్పా ఆచరణలోకి రావడం లేదు.అందరి వార్తలు,సమస్యలు రాస్తాం కానీ మా బాధలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు.పాత్రికేయులు పెరిగిపోవడం,యాడ్ లు రాకపోవడంతో పాత్రికేయ వృత్తి భారంగా మారిపోయింది.ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు ,కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,దేవస్థానముకు చెందినవారుకొందరు సహాయం చేయడం వల్ల పాత్రికేయ వృతి చావకుండా బ్రతుకుతుంది.రాజకీయ నాయకుల ప్రెస్ మీట్ లు,వార్తలకు పాత్రికేయులు పెట్టుబడి పెడుతూ,ఫ్రీగా వార్తలు రాస్తున్నారు.పైసా సహాయం చేయకుండా కేవలం సమోసా, టీ తో పబ్బం గడుపుకుంటున్నారు.నంద్యాలలో గత ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి 2024 ఎన్నికల ముందు తండ్రి మాదిరే పెద్ద మనసుతో కర్నూలు కు వెళ్ళే రహదారిలో ఉన్న 10 ఎకరాలు మీడియాకు స్థలాలు ఇచ్చేందుకు కొందరు మీడియా ప్రతినిధులను తీసుకొని వెళ్ళి స్థలాన్ని పరిశీలించారు.పాత్రికేయులకు మరో సారి దురదృష్టం వెంటాడింది ప్రభుత్వం మారడంతో స్థలాలకు బ్రేక్ పడింది.గతంలో కూడా పద్మావతి నగర్,బొమ్మల సత్రం వద్ద నోటి కసికి వచ్చిన స్థలాలకు కొందరు అడ్డుపుల్ల వేయడంతో నటి నుంచి నేటి వరకు ఎవరో ఒకరు అడ్డుపుల్ల వేస్తూనే ఉన్నారు.ప్రస్తుతం ఎస్పార్బీ సి కాలనీలో ఉన్న టిట్కో గృహాలు రెండు బెడ్రూమ్ లు ఉన్నవి కూడా ఉచితంగా కాకుండా డబ్బులు ఇవ్వాలని చెప్పడం విశేషం.పాత్రికేయవృత్తి అంటేనే కత్తిమీద సముగా ఆర్థికంగా బాగాలేని పాత్రికేయులు డబ్బులు పెట్టీ తీసుకునే పరిస్థితులు లేవు.ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు పద్మావతి నగర్లోని శ్రీ కృష్ణ మందిరం ప్రక్కన ఉన్న మున్సిపల్ రిజర్వ్ సైట్ లో 10 సెంట్ల స్తలం ఇవ్వడానికి మంత్రి అంగీకారం చెప్పడం పాత్రికేయులు ఎవరూ వారికి ఇవ్వద్దని అభ్యంతరం చెప్పడంలేదు.అన్ని ఉన్న వారికి ఇస్తున్నారు కదా,పాత్రికేయులకు కూడా ప్రెస్ క్లబ్ ఇవ్వడానికి నేతలు,ప్రభుత్వం ఎందుకు జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ తుంగలో తొక్కకుండా అక్రిడేషన్ ప్రామాణికం కాకుండా పట్టణంలో పనిచేస్తున్న పాత్రికేయులకు త్రిభుల్ బెడ్ రూమ్ కానీ,కర్నూలు రహదారిలో ఉన్న 10 ఎకరాల స్తలం కానీ పాత్రికేయులకు ఉచితంగా ఇచ్చి ఆదుకోవాలని పాత్రికేయులు అందరూ ముక్తకంఠంతో విగ్నేప్తి చేస్తున్నారు.పాత్రికేయుల సొంతింటి కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారాలోకేష్ పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నారు.

# పెట్రోల్ బంకుల తనిఖీలు



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 27: బండి ఆత్మకూరులో సోమవారం తాసిల్దార్ పద్మావతమ్మ పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు పద్మావతమ్మ వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పోలీస్ శాఖ సంయుక్తంగా పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బండి ఆత్మకూరు లోని పెట్రోల్ బంకులతోపాటు సంత జూటూరు గ్రామంలోని పెట్రోల్ బంకులను కూడా తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వరి కోతలను నిర్వహించుకుంటున్న సమయంలో రైతులు ఇబ్బంది పడకుండా డీజిల్ కోసం టోకెన్ సిస్టంలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. రైతులకు మండల వ్యవసాయ అధికారి టోకెన్లను జారీ చేస్తారని, వాటిని నిర్ధారించి తహసిల్దార్ టో కనలను రైతులకు అందజేయటం జరుగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పెట్రోల్ డీజిల్ లను సరఫరా చేయాలని బంకు యజమానులకు సూచించారు. పెట్రోల్ను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలోని బ్లాక్ పాయింట్లలో పెట్రోలు ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పెట్రోల్ బంక్ లోని ఇంధన నిలవాలపై టాస్క్ ఫోర్సు తనిఖీలను నిర్వహించింది. ఈ తనిఖీలలో ఏ ఎస్ ఐ అక్బర్, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ



బనగానపల్లె ఏప్రిల్ 27నందిపత్రిక యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**- ఎంపీడీఓ మేరి**

కొత్తపల్లి - నంది పత్రిక: నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ భవనం నందు ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత ఆధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మేరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత మూడు నెలలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు విషయాలను వివరించడం, మండలాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, అధికారుల, ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకోబడతాయని తెలపారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, గ్రామపంచాయతీల ప్రత్యేకఅధికారులు, మండలస్థాయి వివిధ శాఖల అధికారులు, కో-ఆప్టేడ్ మెంబర్ అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# వాహన దారులకు పెట్రోల్ కొరత లేకుండా చూడాలి

**అత్యవసర శాఖల వాహనాలకు పెట్రోలు అవసరం**

**తహసీల్దార్ కె రమాదేవి**



మంత్రాలయం ఏప్రిల్ 27, అత్యవసర సేవలు అందించే శాఖల వాహనాలకు పెట్రోలు డిజల్ అవసరమవుతుందని తీసి పెట్టాలని తహసీల్దార్ కె రమాదేవి పెట్రోలు బంకు యజమానులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెట్రోలు బంకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించే అంబులెన్స్, అగ్నిమాపక వాహనం, రెవెన్యూ, పోలీస్ శాఖలకు పెట్రోలు 1500 లీటర్ల వరకు తీసిపెట్టాలని సూచించారు. కేవలం వాహనాలకు మాత్రమే సరఫరా చేయాలని డ్రమ్ములకు వేయొద్దని హెచ్చరించారు. వాహన దారులకు కొరత లేకుండా చూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ శశి శేఖర్, ఆర్ఐ జనార్దన్ రావు విఆర్ఓ భీమయ్య తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ డీజిల్ కొరతపై ఆందోళన వద్దు

**- తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి , ఎస్ఐ జయశేఖర్**



కొత్తపల్లి - నంది పత్రిక : వాహనదారులు, పెట్రోల్ డీజీల్ వినియోగ దారులు ఎవ్వరు కూడా కొరతపై ఆందోళన పడొద్దని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి, ఎస్ఐ జయశేఖర్లు అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని బావాపురం, శివపురం, దుద్యాల గ్రామాలలోని పెట్రోల్ పంపులను తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రికార్డులు పరిశీలించారు. నిల్వలు ఎంతమేరకు ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బావాపురం, శివపురం పెట్రోల్ పంపులలో స్టాక్ అయిపోయిందని ఇండెంట్ పెట్టామని మరో రెండురోజుల్లో వస్తుందన్నారు. అదేవిధంగా దుద్యాల పెట్రోల్ పంపు నందు కొంతమేర స్టాక్ ఉందని అయిపోయిన వెంటనే మరళ తెప్పించే చర్యలు తీసుకుంటామని వినియోగదారులు ఎవ్వరు భయాందోళనకు గురికావద్దన్నారు.



# జిల్లాలో అత్యధిక పెట్రోల్, డీజిల్ స్టాక్ అందుబాటులో ఉంది.

### స్టాక్ లేదని ఆందోళనతో అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో**...జిల్లాలో అత్యధిక స్టాక్ ఇప్పుడు మన దగ్గర అందుబాటులో ఉందని, ప్రజలు ఆందోళన చెంది ఎక్కువ మోతాదులో పెట్రోల్ కొనుగోలు చేయొద్దని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెట్రోల్, డీజిల్ అంశాలపై కలెక్టర్, ఎస్పీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని పెట్రోల్ మరియు డీజిల్ స్టాక్ వివరాలకు సంబంధించి పెట్రోల్ స్టాక్ రోజువారీ సగటు వినియోగం 2,37,000 లీటర్లన్నారు. ప్రస్తుత నిల్వ 9,16,000 లీటర్లన్నారు. 11,00,000 లీటర్లు ట్రాన్సిట్ (రవాణా లో) ఉందన్నారు. రవాణాలో ఉన్న దానితో కలిపి సుమారు 20,00,000 లీటర్ల స్టాక్ ఉందన్నారు. ఈ నిల్వ సుమారు 9 రోజులకు సరిపోతుందన్నారు. డీజిల్ స్టాక్ కు సంబంధించి రోజువారీ సగటు వినియోగం 3,17,000 లీటర్లన్నారు. బంకుల్లో ఉన్న నిల్వ 5,92,000 లీటర్లన్నారు. ట్రాన్సిట్ (రవాణాలో ఉన్నది) 11,86,000 లీటర్లన్నారు. మొత్తం స్టాక్ సుమారు 17,73,000 లీటర్లన్నారు. ఈ నిల్వ సుమారు 6 రోజులకు సరిపోతుందన్నారు. స్టాక్ పరంగా ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఈ రోజు ఉదయం తాను, ఎస్పీ కలిసి పెట్రోల్ బంకులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ఉదయానికి దాదాపు 42 బంకులు డ్రై అయిపోయాయన్నారు. మొదటి రోజు 34, మధ్యలో 32, మళ్లీ 42 అయ్యాయన్నారు. ప్రజలు ఆందోళనతో కొనుగోలు చేయడం వల్ల, క్యూలు కట్టి బ్యారెల్స్, టిన్లతో తీసుకెళ్లడం, అలాగే ఫుల్ ట్యాంక్ చేయించుకోవడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కొంచెం ప్రజల్లో ఆందోళన తగ్గిందన్నారు. ప్రజలు కూడా పరిస్థితిని అర్థం చేసుకున్నారన్నారు.. ఆందోళనతో కొనుగోలు చేయకండి, ఎందుకంటే మన దగ్గర సరిపడా స్టాక్ ఉందన్నారు. ఈ ఆందోళన వల్ల కొనుగోలు చేయడంతో ఆర్టిఫిషియల్ షార్టేజ్ (కృత్రిమ కొరత) ఏర్పడిందన్నారు. తాము నిన్నటి నుండి దీూజూ, నూజూ, ×ూజూ మరియు జియో, నయారా ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో నిరంతరం మాట్లాడుతున్నామన్నారు. నిన్న సాయంత్రం 110 లోడ్లు పంపిస్తామని చెప్పారన్నారు. ఇప్పటివరకు 81 లోడ్లు డిస్పాచ్ అయ్యాయన్నారు. అందులో 53 లోడ్లు ఇప్పటికే కర్నూలు జిల్లాకు చేరుకున్నాయన్నారు. మిగిలిన 29 లోడ్లు రాత్రి 10 గంటల కల్లా వచ్చేస్తాయన్నారు. సీఎం ఉదయం మరియు సాయంత్రం ఈ అంశం పై టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారన్నారు. కస్టోడియన్ ఆఫీసర్లను ఇప్పటికే పెట్రోల్ బంకుల వద్ద పెట్టామన్నారు. జన సమూహ నిర్వహణ కొరకు పోలీసుల సహకారం కూడా ఉందన్నారు. ప్రధానంగా బ్యారెల్స్ లేదా టిన్లతో వస్తే మాత్రం ఖచ్చితంగా పట్టుకుంటామన్నారు. ఇప్పటికే కేసులు బుక్ చేశామన్నారు. ఇల్లీగల్ స్టాకింగ్ (అక్రమ నిల్వ) చేయవద్దండి, పట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కాబట్టి ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీకు ఎంత అవసరమో అంత తీసుకుని, నింపుకుని వెళ్లాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. మొత్తం 166 పెట్రోల్ బంకుల్లో ఉదయం 42 బంకులు ఎతీఎ శీబ్ ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 10కి తగ్గిందన్నారు. మిగిలిన 10 బంకులకు కూడా ఇంధనం రవాణాలో ఉంది, త్వరలోనే అవి కూడా నిండుతాయన్నారు. సేల్స్ ఆఫీసర్లతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం అని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు కంగారు పడి ఇంధనం అధికంగా కొనడం లాంటివి చేయకూడదన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారమవుతున్నాయన్నారు. దీని వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తడమే కాకుండా, ప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగి కొనుగోళ్లకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితిని అరికట్టడానికి మేము తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఇంధనాన్ని నిల్వ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అలాగే సోషల్ మీడియాపై కూడా నిఘా ఉంచామన్నారు. ఇంధనం అయిపోతుందనే తప్పుడు వార్తలను ప్రచారం చేయకండన్నారు. కొంతమంది అవగాహన లేక ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ మరియు వాట్సాప్ వంటి మాధ్యమాల్లో ఇలాంటి మెసేజ్‌లను ఫార్వర్డ్ చేస్తున్నారన్నారు. దీనివల్ల పరిస్థితి మెరుగుపడటానికి బదులు మరింత క్లిష్టంగా మారుతుందన్నారు. మన వద్ద డీజిల్, పెట్రోల్ నిల్వలు సరిపడా ఉన్నాయన్నారు.. ప్రజలు తమకు ఎంత అవసరమో అంతే ఇంధనాన్ని తీసుకోవాలన్నారు. ప్రజలు ట్యాంకులు, డ్రమ్ములు నింపేయడం వల్ల బంకుల్లో కొరత ఏర్పడుతోందన్నారు. ప్రజలు సహకరిస్తే రెండు మూడు రోజుల్లో పరిస్థితి మళ్ళీ సాధారణ స్థితికి వస్తుందన్నారు. ఎవరైనా కావాలని తప్పుడు వార్తలు (ఋుఎవ అవఙం) సృష్టించి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా చేసినా లేదా పెట్రోల్ బంకుల వద్ద గొడవలకు దిగినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితి నియంత్రణలో ఉందని తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 7 లక్షల లీటర్ల స్టాక్ ఉండగా, రోజుకు 2.50 లక్షల లీటర్ల సరఫరా జరిగేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం సుమారు 20 లక్షల లీటర్ల వరకు నిల్వ ఉంచామని, రోజువారీ సరఫరా 3 లక్షల నుండి 4 లక్షల లీటర్ల వరకు జరుగుతోందని వెల్లడించారు. సాధారణ స్థాయితో పోలిస్తే పెట్రోల్ నిల్వలు సుమారు నాలుగు రెట్లు, డీజిల్ నిల్వలు మూడు రెట్లు ఉన్నట్లు తెలిపారు. . ఈ రోజు ఉదయం వరకు పనిచేయని కొన్ని బంకులు ఉన్నప్పటికీ, రేపటి లోపు అన్ని బంకులను తిరిగి సాధారణ కార్యకలాపాల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20 లక్షల లీటర్ల స్టాక్‌కు అదనంగా మరొక 5 లక్షల లీటర్ల పెట్రోల్, అలాగే డీజిల్ నిల్వలను కూడా పెంచుతున్నామని పేర్కొన్నారు. ఈ నిల్వలతో జిల్లాలో 6 నుండి 7 రోజుల వరకు సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని, ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సుమారు 23 రోజుల వరకు సరిపడే స్టాక్ అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారని చెప్పారు. గత మూడు నాలుగు రోజులుగా కొంతమంది వ్యక్తులు డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల తాత్కాలిక కొరత ఏర్పడిందని, అయితే పోలీస్, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో పరిస్థితి నియంత్రణ లో ఉందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.



# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### గులాబిజెండాను ఎగరేసిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు.

### రాబోయే భవిష్యత్ బిఆర్ఎస్ దే: బిఆర్ఎస్ నాయకులు.



**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):** రాబోయే భవిత్యత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయమని, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజా సంక్షేమానికి పాటుపడతానని బిఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్ర కార్యాలయంతో పాటు, మున్సిపల్ వార్డులు, కేసముద్రం స్టేషన్, మండలంలోని గ్రామాలలో గులాబీ జెండాను నాయకులు ఎగరేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాక ఆవిష్కరణ చేసి, అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చాలా కృషి చేశారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారు సాధించినా, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు కేసీఆర్ పై విమర్శలు చేస్తున్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర సాధన లేకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగించే వారా అని ప్రశ్నించారు. కెసిఆర్ పై విమర్శలు చేస్తే సూర్యుని మీద దుమ్ముబోసినట్టేనని, అది తిరిగి వారి మొఖంపైనే పడుతుందన్నారు. ఇలాంటి విమర్శలు మాని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు పరిపాలన కొనసాగించాలని కోరారు. రైతులు పడే కష్టాలు ఇంత అంత లేవు, వారి కష్టాలను తీర్చి రైతులకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులు కేసముద్రం మార్కెట్ చుట్టూ ట్రాక్టర్లు పెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు, వారికి త్వరగా కొనుగోలు చేసి వారి కష్టాన్ని దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ఊకంటి యాకుబ్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, ఆగే రాము, పాయిరాల శరత్, ఏర్పుల కుమారస్వామి, జి.రమేష్, తారా సింగ్, భానోత్ వెంకన్న, తోట శ్రీను, శ్రీరంగం, బిర్రు వెంకన్న, కాసు సాయి, భానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి వైద్య చికిత్స కోసం రూ.40 వేల ఆర్థిక సహాయం.






**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):** ఆపదలో ఉన్న స్నేహితుని చూసి, తన వైద్య ఖర్చుల కోసం రూ.40 వేల ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు కల్వల గ్రామానికి చెందిన 2014-15 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి మిత్రులు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న కందిపాటి నాగరాజు హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, తమ స్నేహితుడిని కాపాడుకోవాలని అందరూ కలిసి రూ.40 వేలను సమకూర్చి సోమవారం నాగరాజు మిత్రులు లింగాల సాయి, మహేష్, రాకేష్, కిరణ్ లు హాస్పిటల్ లో ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రజావాణి వినతులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.





### ఉద్యోగులందరూ స్వీయ జనగణనలో తమ వివరాలు నమోదు చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్, ఏప్రిల్ 27(నంది పత్రిక):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేయాలని, ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాలను అందరూ సమిష్టిగా విజయవంతం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత పకడ్బందీగా కార్యక్రమాలు నిర్వహించాలనీ, ప్రజావాణి దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే స్వీయ జన గణన కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు తమ పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగులు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ శాఖలలో మొత్తం 179 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 264లో గల 2 ఎకరాల 16 గుంటల ప్రభుత్వ భూమిని, నిరుపేదలైన సుమారు 30 మంది పాత్రికేయులకు నివాస గృహాల కోసం కేటాయించాలని మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న భూ మార్పిడి, వారసత్వ హక్కులు, ఇతర ధరణి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని పలువురు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఆసరా పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి వినతులు అందాయనీ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలపై ప్రజలు కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజావాణి కార్యక్రమం సమయం పూర్తి అయిన అదనంగా రెండున్నర గంటల వరకు దరఖాస్తులతో వేచి ఉన్న ప్రజల యొక్క వినతులను స్వీకరించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రాలలోని సంబంధిత అధికారులకు గూగుల్ మీట్ ద్వారా సమస్యలను వివరించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మధుసూదన రాజు, అన్ని విభాగాల జిల్లా అధికారులు, పర్యవేక్షకులు మదన్ గోపాల్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా గులాబీ జెండావిష్కరించిన కౌన్సిలర్లు.



**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 7, 10 వార్డుల్లో సోమవారం బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 7వ వార్డులో కౌన్సిలర్ రావుల వినయ్, 10 వార్డులో కౌన్సిలర్ మేకల శారద సురేష్ లు గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం 2001 లో మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ అధ్యక్షతన పురుడు పోసుకుని 14 సంవత్సరాల అలుపెరుగని పోరాటాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను ఏక తాటిపై తీసుకువచ్చి స్వరాష్ట్ర తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చిందన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి పనులతో దేశంలో ప్రథమ స్థానాన్ని సాధించేలా చేసిన ఘనత బిఆర్ఎస్ దేనన్నారు. మూడవసారి తృటిలో అధికారం కోల్పోవడంతో ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలని, బిఆర్ఎస్ జిందాబాద్ అంటూ నినదిస్తూ మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, నాయకులు సట్ల శ్రీను, గుతుప రమేష్, జూకంటి కుమార్, గాజగొని వీరన్న, తోట శ్రీను, తోట నాగయ్య, కముటం శ్రీరంగం, బాషబోయిన వెంకన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తాం: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. పశ్చిమాసియాలో తమకు సాధ్యమైనంత వరకు శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తామని అన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియా ప్రాంతంలో త్వరగా శాంతి నెలకొనేలా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చీతో పుతిన్ చెప్పినట్లు రష్యా ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరాఘ్చీ రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఇరాన్ మధ్య సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు. ఇవి మరింతగా బలోపేతమవుతున్నట్లు పేర్కొన్నారు.

చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణం

పుతిన్‌తో వేదిక పంచుకోవడానికి ముందు అరాఘ్చీ మాట్లాడారు. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, యుద్ధం ముగింపునకు చర్చలు విఫలమవ్వడానికి అమెరికాయే కారణమని ఆరోపించారు. కాగా, ఇస్లామాబాద్ వేదికగా అమెరికాతో నేరుగా చర్చలు జరపడానికి ఇష్టపడని ఇరాన్, ప్రతినిధుల బృందం, తమ డిమాండ్లను పాకిస్థాన్ అధికారులకు అందజేసి అక్కడి నుంచి వెనక్కి తిరిగింది.

## చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ నివారణ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



**మహబూబాబాద్, ఏప్రిల్ 27(నంది పత్రిక):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో 127 మంది పిల్లలు చదువుతున్నారని, అందులో సోమవారం ఏడుగురు విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆరోగ్యశ్రీ, కులము, నివాసము విద్యార్హతలకు సంబంధించిన వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే క్యారం, క్రికెట్, టెన్నిస్, షటిల్ కు సంబంధించిన క్రీడ సామాగ్రిని అందజేశారు. చైల్డ్ కేర్ హోమ్ లో ఉన్న పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో, సామాజిక అంశాలలో ముందుండాలని సూచించారు. అంతకు ముందు హోమ్ లోని పరిసరాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ కల్పించాలని, ప్రతినిత్యం షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. హోమ్ లో ఉన్న పిల్లలు అక్షిత, ఎస్తేర్, అక్షర, నందిని తదితరులతో మాట్లాడుతూ చైల్డ్ కేర్ హోమ్ లో అందిస్తున్న సౌకర్యాల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో సరదాగా గడిపిన కలెక్టర్ వివిధ అంశాలలో ప్రతిభ ఘనపరిచిన పిల్లలను అభినందించారు. వారితో కరచలనం చేస్తూ ఉత్తేజం నింపారు. పిల్లలకు డ్రగ్స్, హెల్మెట్, రోడ్డు భద్రత, హెల్త్, ఎడ్యుకేషన్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై అవగాహన కల్పించాలని, ఎలాంటి చెడు అలవాట్లు దరిచేరకుండా జాగ్రత్త వహించాలని, మే రెండు వరకు జరిగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, సిడిపిఓలు శిరీష, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలు వద్దు - క్రీడలే ముద్దంటున్న ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్.



**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):**నేటి బాలలే రేపటి పౌరులని ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లోని పిల్లలు, యువత గంజాయి లాంటి భయంకరమైన వ్యసనాలకు దూరంగా ఉండి శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని ఎల్బి స్పోర్ట్స్ క్లబ్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి, సమాజ శ్రేయస్సు కోసం ముఖ్యంగా యువత కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. గంజాయి కి స్వస్తి - ఆరోగ్యమే ఆస్తి, మత్తుకు బానిసకాకు - నీ జీవితాన్ని నాశనం చేసుకోకు, మైదానంలో చెమటలు చిందిద్దాం - మత్తు రక్కసిని తరిమేద్దాం, ఆటలతో ఆరోగ్యం - గంజాయితో అనారోగ్యం, నీ భవిష్యత్తు నీ చేతిలోనే - వ్యసనాల జోలికి వెళ్ళకు, పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలని, ఖాళీ సమయంలో పిల్లలను క్రీడల వైపు మళ్ళించి, చెడు స్నేహాలకు దూరంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్ ఉప్పరపల్లి సభ్యులు లాల్ బహుదూర్ స్కూల్ ఉప్పరపల్లి కరస్పాండెంట్ జోగు డాంగయ్య, ఎలబోయిన శ్రీనివాస్, శాగంటి రాములు, అల్లి రమేష్, పరకాల మురళి, శాగంటి శ్రీనివాస్, పబ్బతి రాజేందర్, ఆవుల చందు, ఆవుల రాకేష్, రఘు, వర్షిత్ నందు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్.



**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ల ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలకు, పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారని అన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర లక్ష్యం నెరవేరిందన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి, కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందని, రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడంతో పాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలపడం జరిగిందన్నారు. 'ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు' బీఆర్ఎస్ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, రాష్ట్ర నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఆగే మంజుల వెంకన్న, ప్రస్తుత కౌన్సిలర్లు ఆగే రాము, పాయిరాల శరత్, రావుల వినయ్ రెడ్డి, బానోత్ వెంకన్న నాయక్, నల్ల కిరణ్, బీర్రు వెంకన్న, గుగులోతు బద్రు, గొట్టం సుభాష్, భీమ నాయక్, గుణగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, బానోత్ తారాసింగ్, బాదావత్ శ్రీను, బాదావత్ పవన్ కళ్యాణ్, రవీందర్, వంగాల అశోక్, బిజీ పట్నాయక్, ధరావత్ శోభన్, సరికొండ ప్రశాంత్, అనిల్, బాదావత్ గణేష్ పాల్గొన్నారు.

# మహిళ దొంగలు అరెస్ట్ బంగారు స్వాధీనం

**నంద్యాల క్రైమ్ . ఏప్రిల్ 27 . (నంది పత్రిక ):**నంద్యాల జీఆర్పీ సిబ్బంది సహాయంతో ఆర్పీ ఎస్ఐ మహిళ దొంగలు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 2,40,000 విలువైన బంగారు గొలుసు మరియు లాకెట్టు (సుమారు 15 గ్రాములు) స్వాధీనం చేసుకున్నారు. ఉత్తర ప్రదేశ్, ఘజియాబాద్ జిల్లా, నందిగ్రామ్ నివాసి అయిన మంగత్ రామ్ భార్య కుసం, 58 సంవత్సరాలు, మరియు రాజస్థాన్ రాష్ట్రం, అల్వార్ జిల్లా, నర్వాస్ నివాసి అయిన దివంగత అశోక్ నాట్ భార్య కిరణ్ దేవి, 60 సంవత్సరాలు, అనే నిందితులను, నంద్యాల రైల్వే స్టేషన్, పీఎఫ్ నెం: 1, నంద్యాల జీఆర్పీ వద్ద ఉదయం 6:15 గంటలకు అరెస్టు చేశారు.నంద్యాల జీఆర్పీ వారి క్రైమ్ నెం: 26/2026కు సంబంధించిన పోలీసు విచారణల ముసుగులో, నంద్యాల జీఆర్పీ సిబ్బంది సహాయంతో ఆర్పీఎస్ఐ నంద్యాలు వారి వద్ద నుండి రూ. 2,40,000 విలువైన బంగారు గొలుసు మరియు లాకెట్టు (సుమారు 15 గ్రాములు) స్వాధీనం చేసుకున్నారు.



# కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు పోటెత్తుతున్న మొక్కజొన్న





### మార్కెట్ ముందు బారులు తీరిన మొక్కజొన్న ట్రాక్టర్లు. బస్తాలు అందక, లారీల సమస్యతో రైతుల ఇబ్బందులు. మొక్కజొన్న రైతు సమస్యలు తీర్చాలని కలెక్టర్ ను కోరిన మార్కెట్ చైర్మన్.

**కేసముద్రం, ఏప్రిల్ 27(నంది పత్రిక):**కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు మొక్కజొన్న ట్రాక్టర్లు పోటెత్తుతున్నాయి. సోమవారం మార్కెట్ ముందు నుండి చిన్న మిల్లు వరకు ట్రాక్టర్లు బారులు తీరాయి. ప్రస్తుతం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలతో కేసముద్రం మార్కెట్ యార్డ్ పూర్తిగా నిండిపోయి ఉన్నందున, మార్క్ ఫెడ్ కు అమ్మదలచిన మొక్కజొన్న రైతులు ఎవరు కూడా తదుపరి తేదీ ప్రకటించే వరకు తమ వ్యవసాయ ఉత్పత్తులను తమ ఇంటి వద్ద లేదా కల్లాల వద్ద భద్రపరచుకోవాలని, ప్రస్తుతం అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కజొన్నను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులను కోరారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో నెలకొన్న సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం నాయకులతో కలిసి విజ్ఞప్తి చేశారు. లారీల కొరతతో రైతుల సరుకు కాంటా పూర్తి చేసుకుని ఎగుమతుల కొరకు వేచి చూడడం వల్ల మార్కెట్ యార్డు పూర్తిగా బస్తాలతో నిండి పోయిందని, రైతులు తమ వంతు కొరకు రైతులు పడిగాపులు కాస్తున్నారని,

ఖాళీ గోనెసంచుల కొరత తదితర విషయాలను కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్య పరిష్కారం కొరకు ప్రాంతాలు, గ్రామాల వారీగా సబ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సహనం కోల్పోయిన రైతులు మార్క్ ఫెడ్ కాదని వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న రైతుల సమస్యకు అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# .ఏ బి ఎన్ రాధాకృష్ణ పై చర్యలు తీసుకోండి





### జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసిన వైసీపీ మాజీ ప్రజా ప్రతినిధులు

**బనగానపల్లె ఏప్రిల్ 27నందిపత్రిక** వైసీపీ నాయకుల భార్యల మీద నీచంగా మాట్లాడిన ఏ బి ఎన్ ఛానల్ ఎండి వేమూరి రాధాకృష్ణ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం నంద్యాల జిల్లా వైయస్సార్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ కు ఫిర్యాదు చేశారు. పిర్యాదు చేసిన వారిలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి , నంద్యాల మాజీ శాసన సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణ పై రాష్ట్ర వ్యాప్తంగా గతంలో నియోజకవర్గ పోలీసు స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాధాకృష్ణ కు పెళ్లి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కారు,చివరకు ప్రజలు పెట్రోల్,డీజిల్ కోసం రోడ్డెక్కుతున్న ఈ సమస్యలు రాదాకృష్ణకు కనపడడం లేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్న కూడా వైఎస్సార్సీపీ పార్టీ మీద బురద చల్లడానికి మాత్రమే రాధాకృష్ణ పత్రిక ఛానల్ నడుపుతున్నాడని కూటమి ప్రభుత్వానికి పని చేస్తున్న ఏబీఎన్ రాధ కృష్ణ కు తగిన విధంగా బుద్ధిచెబుతామని అన్నారు.

## కాకాని రామ్మోహన్ రావుకు నివాళులు అర్పించిన... కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కాకాని తరుణ్

**మాజీమంత్రి మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కాకాని వెంకటరత్నం తనయుడు కాకాని రామ్మోహన్ రావు 21వ వర్ధంతి నేడు**

**పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేసిన కాకాని తరుణ్**

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27నంది పత్రిక** దివంగత కాకాని రామోహన్ రావు 21వ వర్ధంతిని పురస్కరించుకుని, 2026 ఏప్రిల్ 27న, కాకాని ఆసయ సాధన సమితి పేద ప్రజలతో కలిసి విజయవాడలోని కాకాని సర్కిల్ వద్ద నిరుపేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, కాకాని రామోహన్ రావు కుమారుడు మరియు ఖాూూూ చైర్మన్ అయిన డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, దివంగత కాకాని వెంకటరత్నం, కాకాని రామ్ మోహన్ రావు మరియు తరుణ్ కాకానితో కూడిన ప్రస్తుత తరం, కాకాని వారసులు ప్రజా సేవలో నిరంతరం ముందున్నారని వ్యాఖ్యానించారు. గత దశాబ్ద కాలంగా, ఎన్టీఆర్ మరియు కృష్ణా జిల్లా పరిపాలనతో కలిసి కేఏఎస్ఎస్ (ఖాూూూ) సంస్థ బుడమేరు వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం, బందర్ రోడ్డులోని కాకాని లైబ్రరీకి ఏసీ, వాటర్ కూలర్, డిస్ప్లే బోర్డులు, కంప్యూటర్లు వంటి నిత్యావసర వస్తువులను అందించడం, జి. కొండూరులోని ఎస్సీ గురుకులానికి పరుపులు విరాళంగా ఇవ్వడం, ప్రతి సంవత్సరం కీలక కూడళ్లలో చలివేంద్రం నీటి, మజ్జిగ పాయింట్లను ఏర్పాటు చేయడం, బెంజ్ సర్కిల్ వద్ద కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని సొంత నిధులతో పునరుద్ధరించడం వంటి అనేక ఇతర సేవా కార్యక్రమాలలో నిమగ్నమై ఉందని ఆయన గుర్తు చేశారు.



## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన తహసిల్దార్



**జూపాడుబంగ్లా: ఏప్రిల్: 27: (నంది పత్రిక)** మండలంలోని పెట్రోల్ డీజిల్ కొరత ఉన్నదని వస్తున్నటువంటి అపోల పైన సోమవారం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి, ఏఎస్ఐ సంజీవుడు డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న కలసి మండల పరిధిలోని మూడు ఫ్యూయల్ స్టేషన్లను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ 340 సి సర్వీస్ రోడ్డు సమస్య కారణంగా రెండు వారాల నుండి టు హెచ్పిసిఎల్ శ్రీ వెంకటేశ్వర మరియు శ్రీకృష్ణ ఫీలింగ్ స్టేషన్లో పనిచేయడం లేదున్నారు. తర్తూరు గ్రామ పరిధిలో ఉన్న రబ్బానీ ఫిల్లింగ్ స్టేషన్ (నాయారా ) పనిచేస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్ అందరికీ అందుబాటులో ఉన్నదని ఎవ్వరు కూడా పెట్రోల్ డీజిల్ లేదు అనే అపోహలను నమ్మవద్దని, పెట్రోల్ మరియు డీజిల్ ఉన్నదో వాటి వివరాలను తెలుసుకున్నారు.1 అవుట్ లెట్- అందుబాటులో ఉన్న స్టాక్.. హెచ్ ఎస్ డి. 2699 లీటర్లు, ఎం ఎస్ లో 1550 లీటర్లు, రబ్బాని ఫిల్లింగ్ స్టేషన్లో 27-4-26 కు ఇండెంట్, ఇచ్చారన్నారు. స్టాక్ రేపు వస్తుందని తెలిపారు. పెట్రోల్ డీజిల్ లేదని కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు తెలిపినట్లు తహసిల్దార్, ఏవో, అన్నారు.



# రాజమహేంద్రవరం ధ్వజస్తంభ మహోత్సవంలో పాల్గొన్న

# ఆళ్లగడ్డఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ







**రాజమండ్రి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27 నంది పత్రిక** ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన రాజమహేంద్రవరం శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధ్వజస్తంభ ఊరేగింపు మహోత్సవము భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది సోమవారం నాడు జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు స్థానిక శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ మహోత్సవం

భక్తులను విశేషంగా ఆకట్టుకుంది వేదమంత్రోచ్చరణలు మంగళ వాయిద్యాలు నడుమ సాగిన ధ్వజస్తంభ ఊరేగింపు నగరానికి ఆధ్యాత్మిక కాంతిని చేకూర్చింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ఇటువంటి పుణ్య కార్యాలలో పాల్గొనడం

ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె పేర్కొన్నారు.

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింప జేస్తోంది. హార్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు.శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హార్మూజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్రిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హార్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

## అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటన

### భద్రతపై ఉలిక్కి పడేలా చేసిన వ్యక్తి

### ట్రంప్‌పై వ్యతిరేతతోనే దాడికి యత్నం

### నోట్ ద్వారా ప్లాన్ వెల్లడించిన దాడి నిందితుడు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న శ్వేతసౌధం కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటన నిందితుడు కోల్ టొమాస్ అలెన్ గురించి కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అతడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా దాడికి ముందే ఓ నోట్‌ను తయారుచేసి, దానిని కుటుంబసభ్యులకు పంపాడు. ట్రంప్ గురించి....పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి వంటి పదాలను అందులో వాడాడని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను అని ఆ నోట్‌లో నిందితుడు రాసుకున్నాడు. అలాగే తాను ఎవరిని టార్గెట్ చేయాలను కున్నాడో ఒక జాబితాను సిద్ధం చేసుకున్నాడు. తన జోలికి రానంతవరకు అతిథులు, ఇతర సిబ్బందిని, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపైనా కాల్పులు జరపనని పేర్కొన్నాడు. అలాగే హోటల్ భద్రత ఘోరంగా ఉందని, తాను భారీ రైఫిల్‌ను తెచ్చినా ఎవరూ గుర్తించేవారు కాదంటూ నిందితుడు వ్యాఖ్యా నించాడు. ఇక కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ.. నోట్‌లో ఉన్న ఆరోపణలను తోసిపుచ్చారు. నిందితుడు రాసుకున్నది మీ గురించే అని భావిస్తున్నారా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. అతడే దానిని రాసుకున్నాడు. కానీ నేను రేపిస్ట్‌ని కాను. ఏమాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని అంటూ తనను ప్రశ్నించిన రిపోర్టర్‌పై అసహనం వ్యక్తంచేశారు. ప్రస్తుతం నిందితుడు రాసుకున్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకోవాలని అతడు ప్రయత్నించినట్లు వెల్లడవుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో ఆయన, సతీమణి మెలనియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తుపాకులు, కత్తులతో వచ్చిన ఆగంతుకుడు 'శ్వేతసౌధం విలేకరుల సంఘం' విందు జరుగుతున్న హోటల్‌లోని బాల్‌రూంవైపు వెళ్తూ కాల్పులకు దిగడంతో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ట్రంప్‌ను రక్షించడానికి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆగమేఘాలపై స్పందించగా.. కాల్పుల చప్పుళ్లు వినగానే ప్రాణభయంతో పలువురు అతిథులు టేబుళ్ల కింద దాక్కోవాల్సి వచ్చింది. నిందితుడు కోల్ టొమాస్ అలెన్‌ను (31) అక్కడికక్కడే నిర్బంధంలో తీసుకుని సంకెళ్లు వేశారు. అతడి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఘటన తర్వాత కూడా విందు కొనసాగించాలని ట్రంప్ గట్టిగా భావించినా.. భద్రతాధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణం ఖాళీ చేయడమే మేలని సూచించి ఆయనను శ్వేతసౌధానికి తరలించారు. ట్రంప్‌పై దాడికి ప్రయత్నించడం రెండేళ్లలో ఇది మూడోసారి.

## ఇరాన్ దాడుల నుంచి రక్షణకు యూఏఇకి ఇజ్రాయిల్ ఐరన్ డోమ్

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగులుతున్న వేళ యూఏఈని ఇజ్రాయిల్ అనూహ్యంగా ఆదుకొంది. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకొంది. కానీ, కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మిత్రదేశాల సాయం కోరింది. దీంతో ఇజ్రాయెల్ ముందుకొచ్చి దానికి సాయం చేసినట్లు అమెరికా పత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్ తన ఐరన్‌డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించడంతోపాటు.. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా అక్కడికి తరలించింది. ఇరాన్ దాడుల తీవ్రత పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్‌కాల్ వెళ్లింది. ఆ తర్వాతే ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఇజ్రాయెల్ ప్రధాని నుంచి ఐడీఎఫ్ దళాలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఇరాన్ దాడులకు ప్రధాన టా÷-గ్గ÷ట్‌గా మారిన అబుదాబికి ఊరట లభించింది. దీంతో డజన్లకొద్దీ ఇరాన్ క్షిపణులను యూఏఈ ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో అడ్డుకొంది. ఇరాన్ ఈ యుద్ధ సమయంలో మొత్తం ఆ దేశంపై 550 బాలిస్టిక్ క్షిపణులు, 2,200 డ్రోన్లు ప్రయోగించినట్లు అబుదాబి రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ చర్యతో ఇజ్రాయెల్-యూఏఈ మిత్రత్వం మరింత పెరిగినట్లు అమెరికా మీడియా సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దేశం బయట తన సొంత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మోహరించింది యూఏఈలోనే. అయితే అమెరికా కూడా తన సొంత ఐరన్ డోమ్‌ను వాడుతోంది.

### చర్చలకు పాక్ సరైన మధ్యవర్తి కాదు

### పాక్ సమర్థతపై ఇరాన్ అధికారుల్లో అనుమానాలు

అమెరికా-ఇరాన్ మలివిడత చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మధ్యవర్తిగా పాకిస్థాన్ తటస్థ వైఖరితో సమర్థవంతంగా వ్యవహరించగలదా అని టెహ్రాన్ అధికారిక వర్గాల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇరాన్ పార్లమెంట్‌లో ఆ దేశ ఎంపీ, జాతీయ భద్రత విదేశాంగ విధాన కమిషన్ అధికార ప్రతినిధి అయిన ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. పాక్ సరైన మధ్యవర్తి కాదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇస్లామాబాద్‌లో దౌత్యానికి అనుకూల పరిస్థితులు లేవని అన్నారు. పొరుగు దేశమైన పాకిస్థాన్ మనకు మంచి మిత్ర దేశం. కానీ అది చర్చలకు సరైన మధ్యవర్తి కాదు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత దానికి లేదు. పాక్ అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుందే కానీ.. ఆ దేశ వైఖరిని సవాలు చేయడానికి సాహసించదు. లెబనాన్ విషయంలో అమెరికా అంగీకరించలేనివిధంగా డిమాండ్లు తెర పైకి తీసుకువచ్చినప్పుడు కూడా పాక్ నేతలు అడ్డు చెప్పలేదు. మధ్యవర్తులు నిష్పక్షపాతంగా ఉండాలి కానీ.. ఒక పక్షం వైపు మొగ్గు చూపకూడదు.

# ఆళ్లగడ్డలో డీజిల్ పెట్రోల్ కొరతలేదు

## నిబంధనలకు లోబడి విక్రయాలు

### తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 27 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలో పెట్రోలు డీజిల్ కొరత లేదని మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి స్పష్టం చేశారు. సోమవారం ఆమె పట్టణంలోని పెట్రోల్ బంకులను, పట్టణ ఎస్ఐ చిన్న పీరయ్య పోలీస్ రెవెన్యూ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంకులలోని స్టాక్ రిజిస్టర్ లను, స్టాకును పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బంకులను పరిశీలించడం జరిగిందని ప్రజలు వాహనదారులు ఎవరు ఆందోళన పడరాదని పెట్రోల్ ట్యాంకర్లు బంకులకు కొరత లేకుండా సరఫరా చేసేందుకు మార్గమధ్యంలో ఉన్నాయని తెలిపారు. అలాగే నిబంధనలకు లోబడి పెట్రోలు విక్రయిస్తున్నట్లు తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. వీఆర్వోలు రామకృష్ణ అంజి పాల్గొన్నారు.

# గోమాత రక్షణ అందరి బాధ్యత

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 27 నంది పత్రిక** గోమాత రక్షణ హిందువుల అందరి బాధ్యతగా భావించాలని గో సమ్మన్ అభియాన్ తాలూకా అధ్యక్షులు చలు చలమల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డలో సోమవారం గో సంరక్షణ ఉద్యమంలో భాగంగా గోవు పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారికి గో సంరక్షకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవును జాతీయ జంతువుగా ప్రభుత్వం ప్రకటించి గోవు సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రామకృష్ణ కోరారు. వినతి పత్రం అందుకున్న తాసిల్దార్ రత్నకుమారి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇచ్చారు.

# నూతన డిఎస్పి ని కలిసిన రాజనగరం గ్రామస్తులు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామస్తులు ఆళ్లగడ్డకు నూతనంగా వచ్చిన డిఎస్పి శ్రీనివాస రావు ను సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తధానంతరం రాజనగరంలో జరిగే సమస్యల గురించి డిఎస్పి గారు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలోఅడుసుమల్లి సుబ్బారావు,కోనేరు రాఘవేంద్ర రావు, శాఖమూరి అంజయ్య, నారిశెట్టి శంకర్, బొబ్బా నాగేశ్వరావు, ఆలపాటి పూర్ణచంద్ర రావు, శాఖమూరి రాఘవేంద్ర రావు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా కీర్తించే మహామేధావి బాబా సాహెబ్ అంబేద్కర్...

### డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అనుసరించడమే ఆయనకిచ్చే ఘన నివాళి...

### కొత్తపేట బాబానగర్ లో జరిగిన డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారు మరియు ఎంపీ హరీష్...



**కొత్త పేట బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27 నంది పత్రిక** భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేటలోని బాబా నగర్ కాలనీలో సోమవారం జరిగిన ఉత్సవాల్లో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ముందుగా వారిరువురు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ బాబా నగర్ కాలనీలో యువత ఎంతో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలన్నారు. ఆయన మనకు అందించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, ఆ రాజ్యాంగం నీడలో మనమంతా అభివృద్ధి చెందేలా అడుగులు వేయాలన్నారు. ఆయన అందించిన రాజ్యాంగాన్ని గౌరవించడమే మనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అర్పించే ఘనమైన నివాళు లులన్నారు. పార్లమెంటులో కోనసీమ అభివృద్ధి కోసం, రైల్వే లైన్ అభివృద్ధి, జాతీయ రహదారులు,ఇతర ప్రాజెక్టుల అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తున్న ఎంపీ హరీష్ మాధుర్ కు అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఉన్నతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్థానిక యువతను అభినందించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1
EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com